
JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

సెప్టెంబర్



నీ బలహీనతలోను, అలసత్వంలోను,
నిన్ను మరలా లేపే, దేవునియొక్క

# జీవింపజేయు వాక్యము



# ప్రధానద్వారము

నాకు ప్రియమైన యవ్వనహృదయములను నా యొక్క క్రీస్తు యొక్క నామములో ప్రియమైన శుభాకాంక్షలు!

దేవుని సైన్య వీరులైన మీరు, ఆయన యొక్క వాక్యశక్తిలో బలపరచబడుట మిక్కిలి ఆవశ్యకము నేడు "చిన్నపిల్లలారా, మీరు తండ్రిని ఎరిగియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. తండ్రులారా, మీరు ఆదినుండి యున్నవానిని ఎరిగి యున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. యౌవనస్థులారా, మీరు బలవంతులు, దేవునివాక్యము మీయందు నిలుచుచున్నది; మీరు దుష్టుని జయించియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను." అని 1 యోహాను 2:14 లో పరిశుద్ధ యోహాను చెప్పుచున్నారు. ప్రార్థనకు ఎంత ప్రాముఖ్యతనిచ్చియున్నారో. అదే స్థాయికి లేఖన వాక్యమును ధ్యానించుటకు, దానిని అనుదిన జీవితములో అభ్యసించుటకును సమయమునివ్వవలెను. కారణం, లేఖన వాక్యము మిమ్మల్ని జీవింపజేయును, రూపొందించును.

యవ్వనస్థుడైన యెహోషువ విజయము వెనుక: "ఈ ధర్మశాస్త్రము నీ నోటనుడునుగాక" (యెహోషువ 1:8) అని దేవుడు ఆజ్ఞాపించారు, యెహోషువ కూడ ఆ విధంగా లోబడ్డారు.

## యెహోషువాను దేవుని యొక్క వాక్యము జీవింపజేసింది:

మోషే తరము తరువాత పెద్ద ఉజ్జీవ భారమును ఎలా మోసుకొని వెళ్ళుట అని తెలియకుండా ఉక్కిరిబిక్కిరి అయిన యెహోషువతో, "తాను మోషే ఉండినట్లుగా, నీతో ఉన్నాను అనే విషయాన్ని ఇశ్రాయేలీయులు ఎరుగునట్లు" అని ప్రభువు చెప్పిన వాక్యము, ఆ బాధ్యతను యెహోషువ విజయవంతంగా నెరవేర్చి ముగించుటకు ప్రతిరోజు ఉజ్జీవింపజేసింది నడిపించింది.

హాయి పట్టణములో ఓటమి ఎదురైనప్పుడు సాష్టాంగముగా క్రింద పడియున్న యెహోషువను, మరలా లేపి, బలపరచి రూపొందించింది దేవుని యొక్క వాక్యము. దాని ప్రకారము తన యొక్క దండుని పరిశుభ్రపరచినప్పుడు, మరలా దేవుని ప్రసన్నత. దేవుని రక్షణ ముందు వెళ్ళి విజయమునను గ్రహించింది. దేవుని యొక్క వాక్యము యెహోషువను బలపరచినందువలన 31 రాజులను పడద్రోసి, కనాను దేశమును స్వాధీనము చేసుకొని పట్టణమును ఇశ్రాయేలు ప్రజలకు విభజించి ఇచ్చుటకు అనుకూలముగా ఉండినది.

నేడు మీ యొక్క జీవితములో, దేవుని యొక్క వాక్యము మిమ్మల్ని జీవింపజేసి, రూపొందించి, ఎదిగింపజేయుట మాత్రమేగాక దేవుని యొక్క సంపూర్ణ చిత్తమును చెయ్యుటకు మిమ్మల్ని ప్రోత్సహించి, లేపి ప్రకాశింపజేయును.

యెహోషువాలైనటువంటి మీరే దేవుని కొరకు ధృఢముగా ఉండవలెను.
దేశమును సువార్తచేత నింపవలెను. యెహోషువవలే మీరు కాలు మోపే ఏ స్థలమునైన ప్రభువు
కొరకు స్వాస్థముకావించవలెను.

**బలముపొంది ధృఢముగా ఉండండి...!**
**దేవుని వాక్యమును పట్టుకొనండి...!**
**దేవుని హస్తము మిమ్మల్ని పట్టుకొనును...!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్






# మనో వేగం

**ప్రియమైన యవ్వన సాధకులకు, నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! ఈ లోకములో మనకు ఇవ్వబడిన ప్రతినిమిషము మనము సాధించుటకు ఇవ్వబడిన ప్రతి అవకాశము అవుతుంది. కొందరు ఇవ్వబడిన ప్రతి సందర్భమును వినియోగించి విజయమును పొందుకొనుచున్నారు. అలా తన ఖఠోరమైన జీవితమును విజయముగా మార్చి సాధకునిగా మార్చినవ్యక్తి యొక్క జీవితము మీ ముందు...**

లూవిస్ హామిల్టన్ (Lewis Hamilton) ఇంగ్లండులో ఒక సాధారణ కార్మికుని కుటుంబములో జన్మించారు. లూవిస్ తన యొక్క చిన్న వయస్సులో Karting పందెములో ఎక్కువ శ్రద్ధ చూపించారు. తన యొక్క కుమారుని యొక్క కల కొరకు లూవిస్ యొక్క తండ్రి మూడు పనులను చేశారు. లూవిస్ తన యొక్క 8వ వయస్సులో Kart పందెములో విజయము సాధించారు. దీని తరువాత అతని యొక్క జీవితములో మార్పు మొదలయ్యింది. తన యొక్క 13వ వయస్సులో MCLaren Mercedes సంస్థ అతనిని ఎదిగే సారధిగా ఎంపిక చేసింది. ఈ అవకాశమే, అతనిని F1 ప్రపంచము వైపు వెళ్ళుటకు దారికల్పించింది. లూవిస్ తన యొక్క పాఠశాల మరియు పోటీ ప్రపంచములో కలిగిన వ్యతిరేకతలు అన్నింటిని తట్టుకొని తన యొక్క కలగా పరుగెత్తుటకు ప్రారంభించారు. ఒక శ్వేత జాతీయుడు కాబట్టి, పలు స్థలములలో అవమానించబడ్డారు. ఎన్ని అవమానములు ఎదుర్కొన్నను మనస్సులో ఆత్మవిశ్వాసమును మాత్రము కోల్పోలేదు. “నేను సాదించాను” అని ధృఢముగా పందెములోను, తన యొక్క జీవితములోను ముందుకు సాగుటకు వెళ్లారు.

తన యొక్క సామర్థ్యము మరియు కఠోరమైన శ్రమ ద్వారా లూవిస్ ఏడు సార్లు ప్రపంచ చాంపియన్ పథకమును పొందుకొన్నారు. మరియు 103+ పందెములలో విజయములు, Sir అనే బిరుదును పొందుకొన్నారు. లూవిస్ కేవలం కారు క్రీడాకారుడు మాత్రమే కాదు, సామాజిక బాధ్యత, పర్యావరణ మరియు సామాజిక సాధికరత వంటి సమస్యలకొరకు స్వరాన్ని వినిపించుచున్నారు. పలువురు ఒక శ్వేత జాతి యువకుడు F1లో విజయము పొందుకొనుట అసాధ్యము అని చెప్పారు. కాని ఆయన యొక్క ధైర్యము, మానసిక ధైర్యం, తండ్రిగారి తోడు మరియు కఠోరమైన శ్రమ ఇతనిని విజయ బాటలో తీసుకొని వెళ్ళింది.

**దీనిని చదివే యవ్వనస్థులారా! ఎన్ని సవాళ్ళు ఎదుర్కొన్నను, మీరు నిలబడితే ఓటమి; మీరు పరుగెడుతూ ఉంటే విజయము మీ వెంటే ఉండును. పరుగును కొనసాగించండి! మిమ్మల్ని విజయము వెంబడించును. లూవిస్ హామిల్టన్ జీవితము వలె...**

# నాడు పరుగెత్తి దాగుకొనిన వ్యక్తి!! నేడు...



పాస్టరు గోకుల్ జోసెఫ్ గారిని పల్లటం ప్రాంతములో గల ఆయన యొక్క సంఘములో కలుసుకొన్నప్పుడు, ఆయన యొక్క జీవితములో జరిగిన ఆసక్తికరమైన విషయములను మాతో పంచుకొన్నారు. యవ్వనస్థుల ప్రపంచం పాఠకులైన మీకు అది ఉపయోగకరముగా ఉంటుంది అని అందించుచున్నాము...

## మీ యొక్క కుటుంబము మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

మా స్వంత ఊరు మధురై. నేను ఒక పూజారి కుటుంబములో పుట్టి పెరిగాను. మేము స్వంతముగా గుడి కట్టి పూజ చేస్తూ వచ్చాము. మా తాతగారు కంచె ఆడుకొనుట, కత్తిని మీద నడుచుట మతము మీద బాగ ధృఢముగా ఉన్నాము. మా ఇంట్లో ఉండిన పూజ గదిలో 200కన్నా పైన దేవతలను ఉంచుకొనియుండేవారము. అలా ఒక ధృఢమైన భక్తి గల కుటుంబములో జన్మించాను. ఇదే నా యొక్క చిన్న నాటి ప్రాయము. నా యొక్క చిన్న వయస్సులోనే మేము మధురైనుంచి పల్లటం వచ్చాము.

## మీ భక్తికలిగిన కుటుంబము గురించి చెప్పారు... ఎందుకు స్వంత ఊరు నుంచి పల్లటం వచ్చారు?

నా చిన్న వయస్సులోనే నా తండ్రిగారికి తిరుప్పూరు జిల్లా కాంగేయం ప్రాంతములో EBలో temporaryగా నెలకు కేవలం 30 రూపాయలకు జీతమునకు ఒక ఉద్యోగము దొరికింది. తాము పల్లటం ప్రాంతములో నివసించియున్నాము. మా ఇంటినుంచి ప్రతిరోజు సుమారు 1 గంట సేపు ప్రయాణం చేసి ఉద్యోగమునకు వెళ్ళేవారు. లైన్ ఇంట్లోనే మేము 8 మంది నివసించాము. 30 ఇండ్లకు ఒక లఘుశంఖ శాల మాత్రమే ఉండేది. మేము కొంచెం



పెద్దవారైనప్పుడు 12 లైన్ ఇంటికి వెళ్ళాము. అందులో లఘుశంఖశాల ఉండినను తలుపు ఉండదు. ఆ ఇంట్లోను మేము కుటుంబముగా జీవించాము.

మా ఇంట్లో అందరు బాగా సంపాదించి, చేతినిండా డబ్బులుంచుకొనినను కుటుంబములో ప్రశాంతత ఉండదు. ఇంట్లో మంచి భోజనము ఉండేది. కాని దానిని మేము సంతోషము భోజనము చేయుటకే కుదరదు. అమ్మగారు భోజనము చేసియుంచెదరు. తండ్రిగారు త్రాగివేసి వచ్చినట్లయితే అన్నం కంచముతో పాటు ఎగిరేది. ప్రతిరోజు త్రాగేవారు, ప్రతిరోజు 2 ప్యాకెట్ సిగరెట్టు త్రాగేవారు. ఇందువలన మా కుటుంబములో ప్రశాంతతే ఉండదు.

## డబ్బులు బాగా ఉండినను ఇంట్లో ప్రశాంతత లేనందువలన దానికి పరిహారము ఏమి చేశారు?

మేము చాలా గుడులకు వెళ్ళేందుకు ప్రారంభించాము. తండ్రిగారు అమ్మగారు ఎల్లప్పుడు జగడమాడుతూనే ఉండేవారు. నా నాన్నగారికి భయపడిన నేను, అమ్మా, నా చెల్లెలు మిద్దె మీద దాగియుండిన రోజులు ఎక్కువే. ఈ పరిస్థితిలోనే అమ్మగారికి తెలిసిన ఒక సహోదరి, నాకు ఒక బోధకుడు తెలుసును అతని వద్ద ప్రార్థన చెయ్యండి అన్ని సర్దుకుంటాయి అని చెప్పారు. క్రైస్తవులు అంటే తక్కువైనవారని, క్రైస్తవుల వద్ద నీరు కూడ త్రాగము. అందువలన వారు వచ్చి ప్రార్థన చెయ్యకూడదు అని

త్రోసిపుచ్చుతూనే ఉన్నాము. సమస్య ప్రతిరోజు ఎక్కువవుతూనే ఉండినప్పుడు, ఒకరోజు వారు ఆ సేవకుడిని ప్రార్థించుటకు ఆహ్వానించి, మా కొరకు ప్రార్థించమన్నారు. దాని తరువాత అతి పెద్ద ప్రశాంతత మాలో కలుగుటకు ప్రారంభించింది. ఇందువలన అమ్మా, నాన్న పూర్తిమనస్సుతో యేసయ్యను అంగీకరించారు.

## నిజంగా నమ్మశక్యముకాలేదు... అమ్మా, నాన్నా 2 వ్యక్తులు యేసయ్యను అంగీకరించారా? ఎలా?

ఎలాగంటే, కొద్ది రోజులలో మా నాన్నగారికి ఉద్యోగము permanent అయ్యింది. 30 రూపాయల జీతము 2500 జీతముగా హెచ్చించబడింది. అందువలన మా నాన్నగారికి యేసయ్య మీద గొప్ప నమ్మకం కలిగింది. ఇన్ని రోజులు మనము ఎంతోమంది దేవుళ్లను వెదకి కూడ ఎటువంటి మార్పు లేదు; కాని క్రైస్తవులు వచ్చి ప్రార్థించిన వెంటనే ఇంత అద్భుతములు జరుగుచున్నదే అని ప్రభువును ఎక్కువగా వెదకినారు. పక్కనే ఉండిన ఆలయమునకు వెళ్ళుటకు ప్రారంభించారు. మనకు జీవితమునిచ్చిన దేవుని కొరకు మనము జీవించవలెను అనే తలంపు హృదయములో కలిగింది. అమ్మగారు చాలా ధృఢముగా యేసయ్యను వెదకుటకు ప్రారంభించారు.

## ఎందుకు అమ్మగారికి యేసయ్యమీద ఇంత వైరాక్యం?

> క్రైస్తవులు అంటే తక్కువైనవారని, క్రైస్తవుల వద్ద నీరు కూడ త్రాగము.

మా నాన్నగారు EBలో ఉద్యోగము చేయుచుండినందువలన, కరెంటు స్తంబముపైన ఎక్కి పనిచెయ్యవలెను. అలా ఒకరోజు ఉద్యోగము చేయుచుండినప్పుడు, కరెంటు స్తంబము విరిగి పడి దెబ్బ తగిలి చలనం లేకుండా ఉన్నారు. పల్లటం ఆసుపత్రిలో సాధ్యపడదు అని చెప్పి కోవై ఆసుపత్రికి తీసుకొనివచ్చాము. కోవైకి వచ్చేటప్పుడు శరీరమంతా బిగుసుకుపోయింది. అప్పుడే అమ్మగారు యేసయ్యను అంగీకరించారు యేసయ్యమీద ఒక నమ్మకము ఉండినది. కాని మన వంశదేవుళ్ళని వదిలి వచ్చినందువల్లనే అని తలంచి కలత చెందారు. అయినను యేస్సయ్య మీద నమ్మకముంచి వారు ధరించి యున్న తాళి, గాజులు అన్ని తీసివేసి, "ప్రభువా నా భర్తను స్వస్థపరచారంటే నేను మిమ్మల్ని పూర్తిగా అంగీకరిస్తాను" అని ఒక చిన్న ప్రార్థన చేశారు. నాన్న గారితో ఉద్యోగము


పాస్టర్ గోకుల్ జోసెఫ్ తన కుటుంబికులతో

చేసిన స్నేహితులందరు మాతో ఉన్నారు. బండిలో ఉండే స్ట్రెచర్ ద్వారా మాత్రమే తీసుకెళ్ళుటకు సాధ్యపడుతుంది అని ఆయనను తీసుకొనుటకు వచ్చినప్పుడు, ఏమి ఆశ్చర్యం! ఆయనే లేచి నడిచి వెళ్ళుటకు ప్రారంభించారు. అలా మరణించుచున్నవారిని స్వస్థపరచి లేచి నడిపించినదానిని చూసినవెంటనే అమ్మలో పెద్ద నమ్మకము కలిగినది.

## సూపర్... ఎంత పెద్ద అద్భుతం... అమ్మా నాన్న యేసయ్యను అంగీకరించారు? మీ యొక్క జీవితము ఎలా ఉండేది?

నా తల్లిదండ్రులు ఆలయమునకు వెళ్లెదరు. నేను యేసయ్యను ద్వేషించే స్నేహితులతో కలిసి సాగిలపడే స్థలములకు వెళ్ళి మ్రొక్కుట వంటి విషయములను చేయుచువచ్చాను. నాకు క్రైస్తవ్యం అంటేనే ద్వేషం. ఆ రోజులలో నాకు చాలామంది స్నేహితులు ఉండేవారు. ఎవరెవరు రౌడీతనము చేసేవారో, వారు అందరు నాకు స్నేహితులుగా ఉండేవారు. పాఠశాల ప్రాయమునుంచే నా వస్త్రధారణ, కేశాలంకరణ అంతా ప్రత్యేకంగా ఉండేది. 5 వ్రేళ్ళకు ఉంగరములు ధరించియుండేవాడిని. మెడలో చాలా చైన్లు ధరించియుండేవాడిని. అలాగే నా యొక్క అలంకరణ ఉండేది. "నేను యేసయ్యను నమ్మియున్నాను, నీవు వెళ్ళి ఇలా మ్రొక్కుతున్నావే" అని అమ్మా మాటిమాటికి చెప్పేవారు. "నీవు నగలన్ని తీసివేసి మతము మార్చుకొన్నావు దానికొరకు నేను మతం మారుటకు సాధ్యపడదు; నాకు నా దేవుడే ముఖ్యము" అని వాగ్వాదము చేసేవాడిని. అయినను నా వద్ద మాటిమాటికి చెప్తూనే ఉండేవారు. నాకు దేవుని మీద నమ్మకము లేదు అయినను, దేవుడిని గురించిన ఒక వైరాక్యము ఉండేది. యేసయ్య విదేశీ దేవుడు అనే తలంపు నాలో బాగానే ఉండినది. అందువలన యేసు అంటేనే నాకు నచ్చదు.

## సరే... అలాగైతే మీరు ఎలా రక్షించబడ్డారు?

ఒకరోజు 10 మందిని మేము 20 మంది కలుసుకొని కొట్టినప్పుడు ఒకడు క్రిందపడ్డాడు. ఆ వ్యక్తిని ఎగిరి



తన్నప్పుడు, అతడి పల్లు విరిగి నా కాళులో గుచ్చుకొని రక్తము కారింది. ఆ గాయము ఇప్పటికి నాకున్నది. రోజులు గడిచే కొద్ది నా కాళ్లు ఉబ్బిపోయి చీముడు గడ్డకట్టి నొప్పివేయుటకు ప్రారంభించింది. దీనికి మధ్యలో ఈ జగడము పెద్ద గొడవగా మారినది. దాని తరువాత 50 మంది కలుసుకొని నన్ను కొట్టవలెను అని ప్రణాళికను సిద్ధం చేశారు. నాలో ఒక భయం కలిగింది. చాలా చర్చలు జరిపికూడా, ఎటువంటి రాజీ కుదరలేదు. కాబట్టి నీవు కొద్ది రోజులు దాగియుండు అని ఒకరు చెప్పారు. ఎక్కడికి వెళ్లేది అని తెలియకుండా మిక్కిలి చింతతో ఇంట్లో టీవీ చూస్తు పడుకున్నాను. నాలుమావడిలో బైబిల్ కళాశాల ప్రారంభించబోవుచున్నట్లు ప్రకటన ఒకటి వచ్చింది. దానిని చూసి "అమ్మా నీవు అక్కడి వెళ్ళు బైబిల్ కళాశాల చదువు" అని చెప్పారు. నాకు బైబిల్ గురించి ఏమీ తెలియదు. అయినను ఒక నెల దాగియుండవలెను అని, "రాత్రికి రాత్రే అమ్మా నన్ను నాలుమావడికి తీసుకెళ్ళారు".

నాలుమావడికి దేనికొరకు వచ్చాను తెలియదు. మా అమ్మగారు నన్ను బైబిల్ కళాశాల ప్రాంగణమునకు తీసుకొనివెళ్ళారు. అక్కడున్న dean నా యొక్క అవతారాన్ని చూసి పైకి క్రిందికి చూసివేసి. ఎందుకొరకు వచ్చియున్నారు అని అడిగారు. బైబిల్ కళాశాల చదువుటకు వచ్చియున్నాడు అని చెప్పినవెంటనే dean 5 నిమిషములు ఏమి ఆలోచించారు తెలియలేదు, సరే, అని బైబిల్ కళాశాలల చేరుటకొరకు procedure ముగించి అమ్మగారు బయలుదేరారు.

## దాగియుండవలెను అనేదానికొరకు Bible college వెళ్ళారు. అక్కడ మీ యొక్క అనుభవమును గురించి చెప్పగలరా?

పాఠాలు చెప్పేటప్పుడు నాకు ఏమి తెలియదు. నేను బాగా నిద్రించిన రోజులు ఎక్కువ. నేను బైబిల్ కళాశాలలో ఉండినను, నాలో పాపము ఉండేది. ఒక ఎలాగైన ఉండాలి అని ఉన్నానే తప్ప, నాకు ఇష్టమే లేదు. ఏమి జరిగింది అని తెలియలేదు ఒక సంవత్సరం ఉన్నాను. కాని నాలో ఎటువంటి మార్పు లేదు. నా స్నేహితులందరు ప్రార్థించుటకొరకు దేవుని యొక్క గుడారమునకు వెళ్ళేటప్పుడు నన్ను కూడా పిలిచేవారు; కాని నేను వెళ్ళను ప్రతిరోజు ఆహ్వానించినందువల్లన వేరే మార్గము లేకుండా ఒక రోజు వెళ్ళిచూద్దాం అని వెళ్ళి చూసినప్పుడు, వారందరు ప్రార్థిస్తారు, నేను వేడుక చూస్తుండేవాడిని. ఇలాగే కొద్ది రోజులు వారితో వెళ్ళేకొద్దీ వారు పాడే పాటలు నచ్చింది. ఒక డైరీ తీసుకొని 1000 పాటలను వ్రాయుటకు ప్రారంభించాను. కొద్ది రోజులకు తరువాత "నేను బైబిల్ కళాశాలలో ఉండేటప్పుడు, "గుడారమునకు వెళ్ళు" అని ఒక శబ్దము నాలో వినిపించింది. నేను డైరీ, బైబిల్ తీసుకొని పైకి వెళ్ళి మోకరిళ్ళింది మాత్రమే తెలుసును, 2 గంటల సేపు నిరాటకంముగా ఏడ్చియున్నాను. ఎంతో మంది సేవకులను కొట్టియున్నాను, సంఘములను హింసించియున్నాను, ఆత్మీయ స్నేహితులను చులకనగా మాట్లాడియున్నాను అని నేను చేసిన సమస్త పాపములను అంగీకరించి ఏడుస్తూనే ఉన్నాను. 2 గంటల తరువాత ఒక శబ్దం, "నీవు సాధారణముగా ఇక్కడికి రాలేదు. నిన్ను నేనే తీసుకొని వచ్చాను; మోషేతో ఉండినట్లుగా నీతోను ఉండెదను; నీ ద్వారా చేసే కార్యములు భయంకరముగా ఉండును" అని ప్రభువు మాట్లాడారు. ఆ శబ్దమును విన్నవెంటనే చచ్చినవానివలె 10 నిమిషములు అలాగే క్రింద పడియున్నాను.

## సూపర్... ప్రభువు మిమ్మల్ని ఎన్నుకొనినది ప్రత్యేకముగాఉన్నది... దీని తరువాత మీలో సంతోషం ప్రశాంతత కలిగినదా?

'నిన్ను నేను సేవకు ఆహ్వానించియున్నాను, నీ మీద ఒక ఉద్దేశం కలదు' అని ప్రభువు మాట్లాడిన వెంటనే, నా యొక్క ప్రార్థనను ముగించి లేచినప్పుడు, నాలో ఒక పెద్ద సంతోషము, ఒక ప్రశాంతత నెలకొంది. ఆ తరువాత పరిశుద్ధ గ్రంథమును ఎక్కువగా చదువుటకు ప్రారంభించాను. ఇంత వరకు నేను ఎలాగో జీవించేశాను. ఇక మీదట అలా జీవించకూడదు అని యేసయ్యను ఎరిగిన వెంటనే నాలుమావడి చుట్టుప్రకన్న గల అన్ని



గ్రామాలకు వెళ్ళి సువార్తను ప్రకటించుటకు ప్రారంభించాను. కొంతమంది ప్రజలను ప్రభువునందు నడిపించుటకు దేవుడు సహకరించారు. దాని తరువాత 2 సంవత్సరములు ఆ బైబిల్ కళాశాలలోనే నన్ను భయంకరముగా రూపొందించుటకు ప్రారంభించారు. 3 సంవత్సరములు ముగించి నాలుమావడిలోనే పరిచర్య చేద్దాం అని తలంచాను. కాని ప్రభువు, “ఇది నీ ప్రాంతము కాదు; నీ ఊరికి పో, నీ ద్వారా అక్కడ గొప్ప విషయములను చేసెదను” అని స్పష్టముగా మాట్లాడారు. వెంటనే నేను పల్లటం వెళ్లాను.

## దాగుకొనుటకు వచ్చిన మిమ్మల్ని దేవుడు రూపొందించి ఊరికి పంపించారు... అక్కడ పరిచర్య చేయుటకు అవకాశములు ఎలా కలిగింది?

ముందుగానే, మా అమ్మగారి ఇంట్లో 4 వ్యక్తులతో కలిసి ప్రార్థించెదరు. వారి ద్వారా మా అమ్మగారి సహకారముతో సంఘపరిచర్యలను చేయుటకు ప్రారంభించాము. కాని భయంకరమైన వ్యతిరేకతలు కలిగింది. నాకు ఎటువంటి సహకారము అందించుటకు ఎవ్వరు లేరు. నేను ప్రార్థించి ప్రార్థించి పరిచర్య చేసినతరువాత ఎక్కువ అద్భుతములు జరుగుటకు ప్రారంభించింది. దానిని చూసి ప్రజలు వచ్చుటకు ప్రారంభించారు. ప్రారంభించేటప్పుడు 4 వ్యక్తులు ఉండేవారు. నేడు సంఘములో 100 మంది ఉన్నారు. ఒక్కరు కూడా ఆది క్రైస్తవులు కాదు. యేసయ్యాను ఎరుగని కుటుంబము నుంచి రక్షించబడినవారు. ఇందు కొరకు నేను గ్రామాలకు వెళ్ళి సువార్తను ప్రకటించి వారిని ప్రభువు నందు నడిపించి 100 మంది కలిసి ప్రార్థించుటకు దేవుడు కృపను అనుగ్రహించుచున్నారు. నేడు స్వంతంగా ఇంటిని నిర్మించి, ఇంటి 3వ అంతస్థులో సంఘ ఆరాధన నిర్వహించబడుచున్నది. ఏ స్థలములో సంఘము నిర్వహించకూడదు అని చెప్పారో, అదే స్థలములో నేడు మేము సంఘమును నిర్వహించుచున్నాము. ఏ స్నేహితులతోను జగడమాడుకొని పరుగెత్తి దాగుకొన్నానో, అదే స్నేహితులు నేడు నాకు సహకారముగా ఉన్నారు.

## మీ వైవాహిక జీవితమును గురించి చెప్పండి?

నాకు 3 సంవత్సరములకు ముందు వివాహమయ్యింది. నా భార్యపేరు జెన్నీఫర్ సమంతా,




వారు నాకు అన్ని విధాలుగా సహకారముగా ఉన్నారు. 3 సంవత్సరములు మాకు పిల్లలు లేరు. ఈ 3 సంవత్సరములలో వారు అడగని మాటలు, అవమానములు లేదు. కాని ప్రభువు యొక్క కృపచేత 2025వ సంవత్సరము జూలై నెల 29వ తేది అందమైన అడ బిడ్డను అనుగ్రహించి ఆశీర్వదించి ఏ స్థలములో సిగ్గుపరచబడ్డామో అదే స్థలములో ప్రభువు మా తలను హెచ్చించారు.

## యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

నేడు మీ చుట్టు వేలమంది స్నేహితులు, బంధువులు ఉండవచ్చును. కాని మీరు ప్రభువుకు అవసరం కాబట్టి, ఈ సత్యాన్ని చదువుచున్నారు. ఈ లోకములో మిమ్మల్ని క్రింద పడద్రోయుటకు అనేక విషయములు పోరాడుచున్నది. కాని దానినంత త్రోసివేసి దేవుని కొరకు మీరు ధృఢముగా నిలబడినట్లయితే ఈ దేశములో దేవుడు మిమ్మల్ని కూడా చిహ్నముగా మార్చును! యవ్వనస్థుడా లేచి ప్రకాశించు!



ప్రియమైన యవ్వనస్థులారా! భక్తివైరాక్యము కలిగిన కుటుంబములో జన్మించి రౌడీయిజం చేసి పరుగెత్తి దాగుకొనిన సహోదరుడు గోకుల్ గారిని దేవుడు కలుసుకొన్ని, పాపములను క్షమించి పాస్టర్ జోసెఫ్ గోకుల్ గా మార్చుటకు సాధ్యమైతే, ఇటువంటి పరిస్థితిలో పరుగెత్తి దాగుకొనియున్న మిమ్మల్ని కూడా మార్చుటకు ఆయనకు సాధ్యపడును. కాని మీరు మీ యొక్క హృదయములో యేసయ్యకు స్థానమునిచ్చినట్లయితేనే, ఆయన యొక్క బిడ్డగా మారుటకు ఆయనకు సాధ్యపడును!



# వాక్యముతో విశ్వాసం

యేసు ఈ భూమి మీద సంచరించిన రోజుల్లో ప్రజలకు మంచిచేసెవారిగా, స్వస్థతను అనుగ్రహించేవారిగా, విడుదలననుగ్రహించేవారిగా, మేలు చేసే వారిగా సంచరించారు అని లేఖనములో చదువుచున్నాము. వైవిద్యమైన ప్రజలు విడుదలకొరకు స్వస్థతకొరకు యేసయ్యను వెదకి వచ్చారు.



దురాత్మచేత ప్రభావితమయి మరణ వేదనచేత పోరాడిన తాను కుమారుని విడుదల కొరకు ఒక తండ్రి యేసయ్యను వెదకి వచ్చారు. మీరు మాకు చెయ్యదలచినట్లయితే, మా మీద కరుణించి సహాయం చెయ్యండి అని ఒక ప్రార్థన చేశారు. అప్పుడు ప్రభువు, నీవు విశ్వసించినట్లయితే సాధ్యమే: విశ్వసించువానికి సమస్తము సాధ్యము (మార్కు 9:23) అని చెప్పుచున్నారు. తమ యొక్క విశ్వాసమే దేవుని వద్దనుంచి అద్భుతమును తీసుకొని వచ్చును.

## దేనిని విశ్వసించవలెను?

లేఖన వాక్యమును, దేవుని యొక్క వాక్యమును మనము విశ్వసించవలెను. మత్తయి 8:8లో శతాదిపతి ఒకరు, యేసయ్యను చూసి; నా సేవకుడు ఇంట్లో పక్షవాతముచేత పడియున్నాడు, మీరు ఇక్కడనుంచి ఒక మాట చెప్పినట్లయితే చాలును; ఇంట్లో ఉండే నా సేవకుడు స్వస్థపరచబడును అని అడుగుచున్నాడు. అందుకు యేసు, నేను వచ్చి అతనిని స్వస్థపరచుచున్నాను అని చెప్పారు.



అందుకు అతడు, మీ మాటలో శక్తి ఉన్నది; మీరు ఒక మాట చెప్పినట్లయితే చాలును, ఇంట్లో ఉండె నా సేవకునికి అద్భుతము జరుగును అని చెప్పారు. శతాదిపతికి యేసయ్యమీద అంత నమ్మకం ఉండెను. అతని యొక్క విశ్వాసమును ప్రభువు కనిపెట్టారు.

## వాక్యము మీద విశ్వాసముంచి అద్భుతమును ఎలా పొందుకొనుట?

ఒక సహోదరుడు వ్యాధిగ్రస్తుడై, "ఇక ఇతడు జీవించుట కష్టము", అని వైద్యుల చేత ఎడబాయబడిన సమయములో, అతడు ప్రార్థించి, వాక్యమును ధ్యానించినప్పుడు, "నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివ రించెదను.

యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగింపలేదు." (కీర్తనలు 118:17,18) అనే వాక్యము ఆయన దృష్టిలో కలిగింది.

ఈ వాక్యము తన యొక్క చెవ్వులు వినబడునట్లు మరలా మరలా చదివేకొలది ఆయనలో విశ్వాసం పెరుగుట


ప్రారంభించింది. ఈ వాక్యము నాకు తగినది అని చెప్పి స్తుతించే కొలది ఆయన స్వస్థత పొందుకొని నేడు యేసయ్యను సాక్ష్యముగా ప్రకటించుచువచ్చుచున్నారు. వాక్యము మీద కలిగే విశ్వాసముచేత తాను అద్భుతమును పొందుకొనుటకు సాధ్యము.

## నాకు విశ్వాసము లేదే... ఎలా నాలో ఈ విశ్వాసము కలుగును అనే ప్రశ్న మీలో ఉన్నదా?

**"కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తునుగూర్చిన మాటవలన కలుగును"** (రోమా 10:17). యేసయ్య, నిన్న నేడు రేపు ఎల్లప్పుడు మారనివారు ఆయన యొక్క కనికరం మారలేదు, ప్రేమ మారలేదు, నేటికి అద్భుతము చేయుచున్నారు అనే విశ్వాసమైన వాక్యములు మాట్లాడేటప్పుడు, దేవుని యొక్క వాక్యమును చదివి, పరిశుద్ధాత్ముని సహకారముతో ధ్యానించేటప్పుడు, మీలో విశ్వాసము పెరుగును. అవిశ్వాసమైన మాటలను మాట్లాడేటప్పుడు అవిశ్వాసమే కలుగును.

లేఖన వాక్యమును తప్పుగా బోధించేటప్పుడు శక్తి అందులో నుంచి బయలుపడదు. మీ యొక్క విశ్వాసమును విరగగొట్టి అవిశ్వాసమును మీలో విత్తును. వాక్యమును విశ్వసించేటప్పుడు. పరిశుద్ధాత్ముడు క్రియచేసి, మీలో విశ్వాసమును ప్రేరేపించును. వాక్యమును వినే కొలది విశ్వాసము పెరుగును. అద్భుతములను పొందుకొనెదరు. దేవుని యొక్క వాక్యమును వినుట వలన విశ్వాసమును పెరుగును. ఇది శక్తి జీవము కలిగిన మాటలు. వాక్యములో జీవమున్నది, అది క్రియ చేసి ప్రజలలో విశ్వాసమును పెంపొందించును.

దక్షిణ కొరియా దేశములో బౌద్ధ మతమునకు చెందిన 17 సంవత్సరాల యవ్వనస్థుడు 2 ఊపిరితిత్తులు ప్రభావితమయ్యి ఊపిరి తియ్యలేకుండా, వైద్యులచేత ఎడబాయబడి మరణ పడుకలో ఉన్నారు అనే సందేశమును, యేసయ్యను విశ్వసించిన ఒక చిన్న అమ్మాయి చిన్న యవ్వన ప్రాయములో ఈ అన్నగారు మరణించబోవుచున్నారే, అనే భారముతో, ఆయనను కలిసి ప్రార్థించి "ఈ వాక్యమును చదవండి" అని ఒక క్రొత్త నిబంధనను ఇచ్చారు, ఆయన గ్రంథమును విసిరివేసి, "నాకంటు ఒక దైవ నమ్మకము కలదు, నీ యేసు క్రీస్తు అనే ఒక క్రొత్త దేవుడిని చెప్పేదానికి వచ్చియున్నావా" అని చెప్పి ఆమెని అవమానించి పంపివేశారు. ఆ చిన్న అమ్మాయి అవమానముతో ఆ క్రొత్త నిబంధనను తీసుకొని వెళ్ళింది.



మరలా ఒక రోజు వచ్చి "యేసు మీకు అద్భుతము చేయును" ఈ వాక్యమును చదవండి అని చెప్పి ఇచ్చినప్పుడు, కోపమును ఆ చిన్నారిని చాచి కొట్టారు.

మరలా 3వ సారి వచ్చినప్పుడు, ఇంత కొట్టి అవమానించి కూడా వస్తున్నదే, గ్రంథమును తీసుకొని మంచము మీద ఒక పక్కన పెట్టేసాడు. కొద్ది రోజులకు తరువాత, ఆ చిన్నారి ఒక పుస్తకమును ఇచ్చిందే, అందులో ఏమున్నది అని తెరచి చదివేటప్పుడు అతని ద్వారా బైబిలును మూయుటకు సాధ్యపడలేదు. "ఇటువంటి దేవుడా యేసు క్రీస్తు" అని ఆశ్చర్యముగా ఉండినది. వాక్యమును చదివే కొలది ఆయనలో విశ్వాసము పెరిగింది. మరణించి సజీవుడైన ఈ యేసు క్రీస్తు నాకు కూడా స్వస్థతనిచ్చును, నా వ్యాధిని స్వస్థపరచును అనే విశ్వాసము ఆయనకు కూడా కలిగింది. ప్రభువును ప్రార్థించారు. ప్రభువు ఆయన ప్రార్థనను విని ముట్టి ఆయనను స్వస్థపరచి మరణ శయ్యను మార్చిన ఆ యవ్వనస్థుడు తరువాత కాలములో ప్రపంచములోనే పెద్ద సంఘమును స్థాపించిన పాస్టర్ పాల్ యాంగి చో గారే. ఆయన మరణించుటకు సిద్ధముగా ఉన్నప్పుడు లేఖన వాక్యము ఆయనలో విశ్వాసమును తీసుకొని వచ్చినది. నేడు మీరు విశ్వసించుచున్నారా? నాడు అద్భుతమును చేసిన ప్రభువు నేడు అద్భుతమును చేయును అని మీరు విశ్వసించుచున్నారా?


**ప్రియమైన యవ్వనస్థుడా! లేఖన వాక్యములో జీవమున్నది. ప్రతిరోజు చదివే కొలది విశ్వాసము పెరుగును. మీలో నుంచి పరిశుద్ధాత్ముడు క్రియ చేయును. అంత్య దినాలలో లేఖన వాక్యమును కోరికతో చదివి హృదయములో భద్రపరచుకొనంది!**

# జీవింపజేయు వాక్యము!

దేవుని యొక్క ఒక ఖడ్గమువలె మన యొక్క హృదయములో దూసుకొని వెళ్ళి, మన యొక్క తలంపులను ఆలోచనలను క్రమబద్ధీకరించబడి బయలుపరచుచున్నది.




**లేఖన వాక్యము నడిపించు వెలుగుగా ఉన్నది. "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది."** (కీర్తనలు 119:105). గందరగోళమైన పరిస్థితిలో, జీవితమును గురించి స్పష్టతలేనప్పుడు లేఖన వాక్యము సరైన మార్గమును చూపించుచున్నది.




లేఖన వాక్యములు మీ హృదయములో ఉంచేటప్పుడు మీ యొక్క మనస్సులో సరైన నిర్ణయములను తీసుకొనుటకు సాధ్యపడును. దేవుని యొక్క వాక్యమును మీ మనస్సులోను ముద్రించేటప్పుడు లేఖన వాక్యము మిమ్మల్ని పాప మార్గములో నడిపించకుండా. పరిశుద్ధమైన మార్గములో ప్రయాణించుటకు, లేఖన వాక్యములు మనల్ని ఓదార్చును. కాబట్టి లేఖన వాక్యములను చదివినట్లయితే వాటిని మన హృదయములో దానిని మన హృదయములో ముద్రించుకొనవలెను. లేఖన వాక్యములు మన హృదయములో లోతుగా ఉండినట్లయితే, దేవునికి వ్యతిరేకముగా పాపము చెయ్యకుండునట్లు ఆ వాక్యములు మనల్ని ఆటంకపరచును. దీనినే దావీదు తన యొక్క అనుభవములో చెప్పుచున్నాడు, **"నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను."** (కీర్తనలు 119:11). దేవుని యొక్క వాక్యములు హృదయములో ఉండేటప్పుడు మనము పాపములో పడకుండునట్లు సాధ్యపడును.

పాపములో బంధించబడిన ప్రజలు విడుదలను పొందుకొనవలెనంటే, ప్రభువు యొక్క వాక్యము ప్రజలకు ప్రకటించబడవలెను. అప్పుడు బంధించబడిన ప్రజలు తాము హృదయములో గుచ్చబడినవారు మారుమనస్సు



పొందునట్లు. పౌలు సీల పిలిప్పీయుల పట్టణములో కొద్ది రోజులు బసచేసి వాగు దగ్గర అలవాటుచొప్పున ప్రార్థించే స్థలములో కూర్చొని, అక్కడికి వచ్చిన స్త్రీలకు సువార్తను ప్రకటించారు. అప్పుడు తియాత్తిర అనే ఊరికి చెందిన లుదియా అనే స్త్రీ అక్కడ ఉండెను. పౌలు చెప్పిన దేవుని యొక్క వాక్యములను శ్రద్ధగా విన్నప్పుడు ప్రభువు ఆమె యొక్క హృదయమును తెరచెను. అప్పుడు ఆమె ప్రభువును అంగీకరించింది మాత్రమే కాదు తన ఇంటివారితో కూడ బాప్తిస్మము పొందుకొనెను **(అపో. 16:15)**. ఆలయము లేని పిలిప్పు పట్టణములో లుదియా యొక్క ఇల్లు సంఘప్రాంతముగా మారినది. ఈ విధంగా లేఖన వాక్యమైనది పాపమునకు మరణించియున్న వారి యొక్క జీవితమును జీవింపజేసినది.

ఇంతకు ముందు పౌలు సీల చెరశాలలో బంధించబడియున్నప్పుడు సొమ్మసిల్లిపోకుండా దేవుని స్తుతించి పాడారు. అప్పుడు పునాదులు కదిలి, చెరశాల తలుపులు తెరచుకొనినది. దీనిని తెలుసుకున్న చెరశాల నాయకుడు ఖడ్గమును తీసుకుని తనను ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్లినప్పుడు, పౌలు సీల బిగ్గరగా **"అప్పుడు పౌలు నీవు ఏ హానియు చేసికొనవద్దు, మేమందరము ఇక్కడనే యున్నామని బిగ్గరగా చెప్పెను"** (అపో. 16:28). మరలా వారు అతని ఇంటనుండిన అందరికి దేవుని యొక్క వాక్యమును బోధించారు. వాక్యమును విన్న అందరు రక్షించబడి బాప్తిస్మము పొందుకొన్నారు. ఇదే విధంగా లేఖన వాక్యము పాపమునుంచి మారుమనస్సుపొందుకొనునట్లు చేసింది. కాబట్టి, అంత్య దినాలలో రాబోవు వాక్యమునకు కరువు కాలములో ప్రభువు యొక్క వాక్యము మన హృదయములో ఉండేటప్పుడు, లేఖన వాక్యములను ధైర్యముగా ప్రజలకు ప్రకటించుటకు సాధ్యపడుతుంది. అపవాదియైనవాడు ప్రభువైన యేసు క్రీస్తుని శోధించుటకు వచ్చినప్పుడు, ఆయన తన యొక్క హృదయములో ఉండిన లేఖన వాక్యముల ద్వారా అపవాదిని జయించాడు. హృదయములో ముద్రించబడిన దేవుని యొక్క వాక్యము మనలను జీవింపజేయును. కాబట్టి లేఖన వాక్యములను హృదయములో లోతుగా ముద్రించుకొనవలెను.



**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! లేఖన వాక్యమనునది రెండువైపుల పదునుగల ఖడ్గమువంటిది. శోధన దినములలో మిమ్మల్ని తప్పించుట జీవింపజేయుట లేఖన వాక్యమే కాకుండ, వేరే ఏది కాదు. "నా మాటలను మనస్సున నుంచుకొనుము నా ఆజ్ఞలను నీ యొద్ద దాచిపెట్టుకొనుము". (కీర్తనలు. 7:1) అనే వాక్యము చొప్పున ప్రభువు యొక్క వాక్యము హృదయములో భద్రపరచుకొనంది. అప్పుడు ప్రభువు మిమ్మల్ని జ్వాలతో లేచునట్లు చేయును. మీరు యేసయ్యవలె వాక్యములో స్థిరముగా ఉన్నప్పుడు. సాతానును అతని యొక్క తంత్రములను పొందుకొని విజయముగల జీవితమును జీవించుటకు సాధ్యపడును!**




# మరలా చిగురించిన అంజూరపు చెట్టు

ప్రియమైన స్నేహితులను యేసు క్రీస్తు నామములో అభినందిస్తున్నాను! మరలా చిగురించిన అంజూరపు చెట్టు అనే లేఖనము చరిత్ర ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో చాలా సంతోషము.

స్నేహితుల్లారా, ఇశ్రాయేలు దేవుడు ఇశ్రాయేలు కొరకు యుద్ధం చేసిన కార్యములను గురించి తెలుసుకొన్నాము. ఈ నెలలో ఇశ్రాయేలు, అనగా మరలా చిగురించిన అంజూరపు చెట్టుకు యేసు విడిపించుచున్నాడు పరిచర్యకు గల సంబంధమును గురించి తెలుసుకొనబోవుచున్నాము.

స్నేహితుల్లారా, మీరు యేసు విడిపించుచున్నాడు పరిచర్యను గురించి బాగా తెలుసుకొనియుండెదరు అని నేను నమ్ముచున్నాను. ప్రభువు యేసు విడిపించుచున్నాడు పరిచర్యను స్థాపించి 46 సంవత్సరములుగా నడిపించుచున్నాడు. గడచిన 20 సంవత్సరములుగా, యేసు విడిపించుచున్నాడు పరిచర్య ద్వారా ప్రతిసంవత్సరం 50 మంది గల బృందముగా ఇశ్రాయేలు దేశమునకు విహారయాత్రకు వెళ్ళుచున్నాము. ఇందులో యేసు విడిపించుచున్నాడు పరిచర్యతో మిక్కిలి ఐక్యతతో కుటుంబములు కలిసి వెళ్లుట ఆనవాయితి. ఇలా వెళ్ళేటప్పుడంతా గెత్సేమనే తోటలో వ్యక్తిగతంగాను బృందముగాను ప్రార్థించుట అలవాటు.

2015వ సంవత్సరం ఇశ్రాయెలు దేశమునకు విహారయాత్రకు వెళ్ళినప్పుడు, మన ప్రియమైన సహోదరుడు మోహన్







సి.లాజరస్ గారు, ఇశ్రాయేలు దేశములో గల గెత్సేమనే తోటలో ఇశ్రాయేలు యొక్క ప్రశాంతత కొరకు ప్రార్థించినప్పుడు ప్రభువు కలుగజేసుకొని "ఇశ్రాయేలు రక్షణ రాకుండ ప్రశాంతత ఎలా వస్తుంది" అని ప్రత్యక్షముగా చెప్పారు. "ఇశ్రాయేలీయులందరు రక్షించబడెదరు" అనే లేఖన వాక్యమును దేవుడు ఎత్తి చూపి 'ఇశ్రాయేలీయులు రక్షించబడెదరు' అని, 'ఇశ్రాయేలు దేశములో ఉజ్జీవ అగ్ని కుమ్మరించబడును' అని దేవుడు వాగ్దానమిచ్చారు.

నీ దేశము యొక్క (ఇండియా) ఉజ్జీవము కొరకును, నా దేశము యొక్క (ఇశ్రాయేలు) ఉజ్జీవము కొరకును నీవు ప్రయాసపడవలెను అనే ప్రభువు యొక్క ఆజ్ఞ చొప్పున ఇశ్రాయేలు ప్రార్థన ఉజ్జీవ విహారయాత్ర అనే దర్శనము ఏర్పడినది. 2016వ సంవత్సరములో నిర్వహించబడిన మొదటి ఇశ్రాయేలు ఉజ్జీవ ప్రార్థన విహారయాత్రలో 400కన్నా ఎక్కువమంది దేవుని పిల్లలు కలుసు కొన్నారు.

**ఇశ్రాయేలు దేశము యొక్క గణాంక వివరములు!**

| | |
|---|---|
| ఇశ్రాయేలీయుల జనసంఖ్య | 96 లక్షలు |
| రాజధాని | యెరూషలేము |
| ప్రజల తెగ | యూదులు, అరేబీయులు, డ్రూస్, అర్మేనీయులు |
| యూదులు | సుమారు 71 లక్షలు |
| యూదులు కానివారు | సుమారు 25 లక్షలు |
| మాట్లాడు భాష | హీబ్రు, అరబ్బు, ఆంగ్లము, రష్యన్, ఫ్రెంచ్ |
| **Currency** | **Shekel** |
| జిల్లాలు | 6+1 |

ఈ విహారయాత్రలో ఒకరోజు యెరూషలేములో 12 గంటల ప్రార్థన నిర్వహించబడినది. ఇంకా గలిలయ సముద్రము, కర్మేలు పర్వతం, గెత్సేమనే తోట, యేసు పునరుత్థానుడైన సమాధి తోట, సిద్కియా గుహ ఇలా ముఖ్యమైన ప్రాంతములలో 2 గంటల సమయము ప్రార్థనలు నిర్వహించబడినది. ప్రత్యేకంగా యెరూషలేములో నిర్వహించబడిన 12 గంటల సేపు ప్రార్థనలో ఇశ్రాయేలును గురించిన దేవుని ప్రణాళికను దేవుడు కలిగియున్న దర్శనమును మన సహోదరుడు మోహన్ సి.లాజరస్ గారు సహోదరుడు విన్సెంట్ సెల్వకుమార్ గారు గ్రంథ వాక్యమును బట్టి తెలియజేసి ప్రార్థనలు చేశారు. వచ్చియున్న ప్రజలు ఇశ్రాయేలును గురించిన భారమును పొందుకొన్నారు. ఇశ్రాయేలు కొరకు ప్రార్థించేవారుగా మారారు.

ఇదేవిధంగా 2017,2018, 2019, 2023 వ సంవత్సరాలలో ఉజ్జీవము ప్రార్థన విహారయాత్ర నిర్వహించబడినది. ఇందులో కలుసుకొన్న ప్రజలు ఇశ్రాయేలు కొరకు ప్రార్థించుటకును పని చేయుటకును తమ్మును అప్పగించుకున్నారు. అదేవిధంగా 2017, 2018, 2019, 2022, 2024 – MAY & Nov ఈ సంవత్సరములలో ఇశ్రాయేలు దేశపు ఉజ్జీవము ఉపవాస ప్రార్థన నడక నిర్వహించబడినది. ఇందులో ఏడు రోజులు ఉపవసించి ఇశ్రాయేలు కొరకు ప్రార్థించారు. దీని ఫలితంగా ఇశ్రాయేలులో విస్తారమైన మార్పులను ప్రభువు అనుగ్రహించారు. ఇశ్రాయేలులో విస్తారమైన యూదులు యేసయ్యను అంగీకరించారు.

ఇశ్రాయేలీయుల మధ్య పరిచర్య చేసే యేసయ్య యొక్క సేవకులు హెచ్చించబడ్డారు. ఇశ్రాయేలులో సంఘములో ఎదిగి అభివృద్ధి చెందుచున్నవి. 800కన్నా ఎక్కువమంది ప్రార్థన బృందములను దేవుడు సిద్ధపరచారు. ఇశ్రాయేలు యొక్క రక్షణకొరకు, ఉజ్జీవము కొరకు, భద్రతకొరకు, ఆశీర్వాదముకొరకు, 10 దేశములలో గల దేవుని పిల్లలు ప్రార్థించుచున్నారు.

మరలా చిగురించిన అంజూరపు చెట్టు మరలా ఒక ఉజ్జీవ జ్వాల కుమ్మరించబడవలెను. "నేను భూమిమీద అగ్నివేయ వచ్చితిని; అది ఇదివరకే రగులుకొని మండవలెనని యెంతో కోరుచున్నాను (లూకా 12:49) అనే ప్రభువు యొక్క వాగ్దానము నెరవేరవలెను. అపోస్తలుల కాలములో పెంతకోస్తు అనే రోజున ఉజ్జీవ జ్వాల కుమ్మరించబడినది. ఈ అగ్ని ఇశ్రాయేలులో మరలా కుమ్మరించబడవలెను అని ప్రార్థించుటకు ప్రభువు మిమ్మల్ని ఆహ్వానించుచున్నారు. మీరు ఇష్టపడినట్లయితే మాతో కలిసి ప్రార్థించవచ్చును. మీకు మేము ప్రతినెల ఇశ్రాయేలు కొరకు ప్రార్థించే ప్రార్థన విన్నపములను పంపెదము. మీరు వ్యక్తిగతంగానో, బృందముగానో, కుటుంబముగానో, సంఘములుగానో కలిసి ఇశ్రాయేలు కొరకు ప్రార్థించవచ్చును. ప్రభువు ఆయన యొక్క చిత్తమును ఇశ్రాయేలులో నెరవేర్చునుగాక.

**మారనాథ యేసు వచ్చుచున్నారు!!**



# నేను ఒక ప్రార్థన వీరుడిని

నాకు ప్రియమైన తమ్ముడు చెల్లెలు, ఈ సంవత్సరం ప్రారంభం మొదలుకొని మనము పలురకాలైన ప్రార్థనల గురించి చూచుచున్నాము. ఓ నెల ఆది సంఘసభ్యులు పేతురు కొరకు చేసిన ఒక ప్రత్యేకమైన ప్రార్థనను గురించి చూడబోవుచున్నాము.



## భారమైన ప్రార్థన

ఈ ప్రార్థన, మనము అడిగేది పొందుకొనేంతవరకు చేసే ప్రార్థన కాదు; మనకు కావలసినదానిని బలవంతముగా పొందుకొనజేయు పెద్ద ప్రార్థన కూడా కాదు. ప్రభువు యొక్క హృదయముతో మన యొక్క హృదయము కూడా ఏకమయ్యింది, ఆత్మలయ్యి ప్రార్థించే ప్రార్థనగా ఎలా చెయ్యవలెను అనే దానిని పరిశుద్ధాత్ముడు మనలో ఉండి ప్రార్థించును. ఇది ప్రార్థనలో తీవ్రముగాను, పట్టువదలనిదానిగాను, దేవునివద్ద నిరవదికంగా ప్రార్థన చేయుటను గురించినది. ేతురు కొరకు సంఘస్థులు చేసిన భారమైన ప్రార్థనను గురించి అపోస్తలులు 12వ అధ్యాయములో చదువుచున్నాము. పేతురు సంఘములో ముఖ్యమైన వ్యక్తిగా ఉండినందువలన, హేరోదు అతనిని చెరశాలలో బంధించారు. పేతురు చెరశాలలో ఉన్నప్పుడు, అతనిని విడిపించుటకు సంఘస్థులు అతనికొరకు నిరంతరాయంగా భారముతో ప్రార్థించారు. ఇది వారియొక్క విశ్వాసమును, పేతురు మీద వారు కలిగియున్న ప్రేమను తెలియజేయుచున్నది.

పేతురు సంకెళ్ళచేత బందించబడినవాడిన చెరశాలలో బంధించబడియున్నాడు. తనకు వెనువెంటనే విడుదల కలుగబోయేది ఆయనకు తెలియలేదు. అందువల్లనే, తన పాదరక్షలను తీసివేసి పై అంగీని తీసివేసి నిద్రపోయాడు. అందువలన, అకస్మాత్తుగా దూత అక్కడ ప్రత్యక్షమయి, పేతురును తట్టి లేపి, "అతనిని కట్టు, పాదరక్షను ధరించు, అంగీని ధరించుకొని నా వెనక రా" అని ఆహ్వానించారు. పేతురు లేచి వెళ్ళినకూడా, ఇది నిజముగా జరుగుచున్నది అని తెలియకుండా ఏదో దర్శనము చూచుచున్నట్లుగా తలంచి దూతను వెంబడించాడు. కారణం, ఇది సాధారణముగా జరిగేది కాదు. అతనిని బంధించి కాపల కాయునట్లు గదికి నలుగురు సైనికులను నియమించారు.

### ఇటువంటి పరిస్థితిలో పేతురు బయటికి వెళ్ళుట ఎలా సాధ్యం?

కాని, సంఘస్థులు పేతురు కొరకు భారముతో ప్రార్థన చేశారు. ప్రార్థనకు అంత శక్తి కలదు. పేతురు బయటికి తీసుకొని రాబోయే రోజుకి ముందు రోజు, దేవుని దూత పేతురుని బయటికి తీసుకొని వచ్చారు. ప్రభువు తనను బయటికి తీసుకొని వచ్చారు అనే దానిని గ్రహించి పేతురు, ఇంటికి వచ్చి చూసేటప్పుడు, అక్కడ అనేకులు కలిసి ప్రార్థించుచుండుటను చూశారు. వారి యొక్క ప్రార్థన దేవుని సన్నిధిలో చేరినప్పుడు ప్రభువు పేతురును విడుదల చేశారు.

పేతురు చెరశాలలో బంధించబడినప్పుడు, సంఘ సభ్యులు హేరోదు రాజువద్దనో, చెరశాల కాపలదారునివద్దనో, అధికారులవద్దనో, పేతురుకు వ్యతిరేకంగా పిర్యాదు చేసినవారి వద్దనో వెళ్ళి బ్రతిమలాడలేదు. వారు ప్రభువును భారముతో ప్రార్థించారు. నీతిమంతుని ప్రార్థనను ప్రభువు వ్యర్థ పరచరు; భారమైన ప్రార్థనలను ప్రభువు త్రోసిపుచ్చరు. నీతిమంతుడు చేసే భారమైన ప్రార్థన మిక్కిలి శక్తివంతమైనది (యాకోబు. 5:16) అని లేఖనము చెప్పుచున్నది. ప్రభువు సంఘ సభ్యుల భారమైన ప్రార్థనకు జవాబునిచ్చి, తన యొక్క దూతను పంపి పేతురును చెరశాలనుంచి అద్భుతముగా విడిపించారు.

దానియేలు యొక్క జీవితములోను ఇలాగే జరిగినది. దానియేలు 6:16లో అతడు ప్రార్థనలో ధృఢముగా ఉండుటను చూడగలము. సింహముల నోటికి దానియేలును తప్పించిన దేవుడు , తాను ఒక్కరే జీవము గల దేవుడు అని రాజు ప్రకటించునట్లు చేసెను. దానియేలు దేవుడే దేవుడు అని చెప్పే స్థాయికి ఆ అద్భుతము జరిగింది.

ఇలా సమస్యలను చూసి, ఉపద్రవములను అనుభవించి ప్రార్థనలో స్థిరమైనవారిగా ఉండకుండ, భారముగా ప్రార్థించినవారు జయమును పొందుకొన్నారు. వీరిని ఉపద్రవమునకు త్రోసివేసిన శత్రువులను దేవుడు తలదించుకొని పరుగెత్తునట్లు చేసెను (అపో.12:22,23, అపో.16:28,39, దానియేలు.6:24).

నేడు మనము ఎన్ని సమస్యలను ఎదుర్కొన్నను భయపడకూడదు. మన యొక్క ప్రార్థన వ్యర్థమైపోదు. దేవుని గట్టిగా భారముగా ప్రార్థించుదాం. మన యొక్క బంధకమును దేవుడు మార్చును!

# ఇది కాదు Trendu...!





హలో ఫ్రెండ్స్, ఎలా ఉన్నారు? బాగ ఉన్నారా? ఈ article ద్వారా మిమ్మల్ని మరల కలుసుకొనుటలో మిక్కిలి సంతోషం.

## ఆరాధనలో మాదిరి

నేటి రోజులలో క్రైస్తవ యవ్వనస్థుల మధ్యలో ఆరాధన అనే విషయం చాలా ట్రెండుగా ఉన్నది. నేటి కాలములో ఆరాధన అంటేనే ఎక్కువ వాయిద్యాలతో కూడిన పాటలు మరియు నాట్యాలతో కలదిగా ఉన్నది. దేవుని ప్రసన్నతకు బదులుగా భావోద్వేగాలను అందించేదిగా ఉన్నది. లేఖనము మొత్తాన్ని మనము చూసినట్లయితే, నాట్యమాడి ఆరాధన అనేది ఒక వ్యక్తిగత మనిషి యొక్క విషయము.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా! "పరిశుద్ధ అలంకారముతోను ఆయనను సన్నుతించవలెను" అని లేఖనములో చదువుచున్నాము. కాని మన యొక్క ఆలోచన చర్యలు ఎలా ఉన్నది? అందరు నాట్యము చేయుచున్నారు అని మనము నాట్యము చేయకూడదు, ఇతరులు లోక ప్రకారముగా చేయునట్లు చెయ్యకుండా మనము కూడా చేయుట అర్హత కలిగిన ఆరాధన కాదు. ఆరాధనలో పరవశం లేదా పరిశుద్ధత ముఖ్యము.

ఆమోసు ప్రవక్త లేఖనములో "నీ పాటల యొక్క శబ్దము నావద్ద నుంచి తొలగించి" అని వ్రాయబడియున్నది. అలా అయ్యితే దేవుని కొరకు మనము న్యాయంగా చేయవలసిన ఆరాధన చేయునప్పుడే ఆరాధన అంగీకరించబడును. దేవునికి ఇష్టము లేకుండా మనము చేసే ఏ ఒక్క ఆరాధన ప్రభువు సంతోషపరచదు. అది ఆయన యొక్క చెవ్వులకు కంపరంగానే ఉంటుంది.

ముఖ్యంగా friends, పూర్ణ హృదయముతో, పూర్ణాత్మతో మనము ఆరాధించుచున్నామా? అని కొంచెం ఆలోచించి చూడండి! ఆరాధన అంటే అందులో దేవుని ప్రసన్నత ప్రాముఖ్యత ఉన్నది. ఆరాధన ఎక్కడనుంచి ప్రారంభమైనదంటే, "పరలోకములో కెరూబులు సెరాపులు నిరంతరంగా దేవుని పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని స్తుతిస్తూనే ఉన్నవి". ప్రారంభములో ఆరాధనను నిర్వహించిన లూసిఫరు ఎప్పుడైతే గర్వముతో పడిపోయాడో, దాని తరువాత దేవునికి ఇష్టములేని ఆరాధనను ప్రజల మధ్యలో విత్తుచున్నాడు. ఫ్రెండ్స్, ఆరాధనలో జాగ్రత్తగా ఉండండి.




"సమస్తము అనుభవించుటకు నాకు అధికారము కలదు; అయినను సమస్తము నాకు తగినది కాదు" అని పౌలు చెప్పుచున్నారు. మనము ఆరాధించునప్పుడే, మన యొక్క ప్రవర్తన, దుస్తులు సమస్తము పరిశుద్ధతకు తగినదిగా ఉండవలెను. పరిశుద్ధతలేమి మరియు అభ్యంతరాలు కలిగించే విషయాలు మనలోనుంచుకొని, ప్రభువు చెప్పని విషయమును చెప్పి ఆరాధించుట ఆరాధన కాదు. ప్రభువు యొక్క నామమును హెచ్చించేటప్పుడే ఆ ఆరాధన పూర్తి చెయ్యబడును.

**నాకు ప్రియమైన ఫ్రెండ్స్, ఈ youth stageలో దేనిని మనము అలవరచుకొంటామో, దేనినైతే మనము పట్టుకొంటామో దానినే తరువాత రోజులలో మన సంతతికి మనము చేరవేస్తాము. ఆరాధనే దేవుని ప్రసన్నతను మనమధ్యలోనికి తీసుకొని వచ్చును. అదే సమయమందు ఆ ఆరాధన తప్పుడుగా ఉండినట్లయితే దేవుని కోపాగ్ని మనమీదికి దిగివచ్చును. ఈ యవ్వన ప్రాయములో ప్రభువును ఆరాధించుటలో నిజాయితీ ఉండెదము, నేటి నుంచి దేవునికి ఇష్టమైనట్లుగా, పరిశుద్ధతతో మనము ఆయనను ఆరాధించెదము. ప్రభువుకు ఇష్టములేనిదానిని తొలగించి మన యొక్క trendను మార్చెదము. మనము దేవునితో సంబంధము కలిగియుండెదము!**

# సంచలన వార్తలు!


Hi friends, అందరు ఎలా ఉన్నారు? ఈ నెల కూడ సంచలన వార్తలు అనీ ఈ శీర్షిక ద్వారా మిమ్మల్ని లుసుకొనుటలో చాలా సంతోషించుచున్నాను. ఈ నెల ఒక Special అయిన నెల, ఏమని చెప్పండి చూద్దాం.

మ్... చాలా Correctగా చెప్పారూ! తుంటరిపనులను ఆస్వాదించి, గందరగోళాన్ని తీర్చి, తప్పులను దూరంచేసి, ఆత్మవిశ్వాసాన్నిచ్చి ఓటమిని వంచి, విజయమునకు మార్గము ఏర్పరచి ఈర్ష్యలేకుండా గొప్పతనము మాట్లాడి సోదరునిగా విద్యార్థులతో జీవించు అధ్యాపకులతో ఉత్సవం చేసుకునే నెల. కాబట్టి, ఈ శీర్షికలను చదివే అధ్యాపకులకు నా యొక్క ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు.



## సరేండి.. రండి... శీర్షికలోనికి వెళ్దాము?

లేఖనములో శతాదిపతికి ప్రియమైన ఒక సేవకుడు వ్యాధిగ్రస్థుడై మరణకరమైన బాధపడుచుండెను. తన యొక్క సేవకుడు యేసు స్వస్థపరచవలెనని కోరెను. యేసు సంశయించకుండా వారితో వెళ్లెను. అయినను, ఇంటిని సమీపించినప్పుడు, శతాదిపతి, "ప్రభువా! మీరు చింతించకండి; మీరు నా ఇంట్లోనికి ప్రవేశించుటకు నేను పాత్రుడను కాను" అనెను.



ఇతరులకు ఉత్తరువులు ఆజ్ఞలు జారి చేసే అలవాటున్న అధికారికి ఎంత తగ్గింపు మాటలు ఇవి! "ఒక మాట మాత్రము సెలవివ్వండి, అప్పుడు నా సేవకుడు స్వస్థపరచబడును. నేను అధికారాన్నికి లోబడియున్నను, నాకు లోబడియున్న సేవకులు కలరు; నేను ఒకనిని వెళ్ళమంటె వెళ్ళును, ఒకనిని రమ్మంటే వచ్చును; నా సేవకుడిని, దీనిని చెయ్యమంటే చేయును" అనెను.

యేసు దీనిని విన్నప్పుడు ఆశ్చర్యపడ్డారు. "ఇశ్రాయేలులో నేను ఇటువంటి విశ్వాసమును చూసినది లేదు అని మీకు చెప్పుచున్నాను," అనెను. అతను కోరుకొన్న విధముగానే తన యొక్క మాటచేత శతాదిపతియొక్క సేవకుడు స్వస్థపరచబడ్డాడు.

## ఏమిటి? ఒకే మాటతో అద్భుతమా? అది కూడా యేసు ఇంటికి వెళ్లకుండా దూరమునుంచి చెప్పిన ఒకే మాటతో అద్భుతమ? ఎంత ఆశ్చర్యము friends.

ఈ కాలములోను ఇటువంటి అద్భుతము జరుగుతుందా అని ఆలోచిస్తున్నప్పుడు, తిరుప్పూర్ పట్టణమునుంచి ఒక సంచలనమైన వార్త ఒకటి లభించింది. ఆ పట్టణములో కల్వారి హస్తములు అనే ఒక

ప్రార్థన బృందము పరిచర్య చేస్తున్నారు. వీరు దేశముకొరకు కలిసి ప్రార్థించుట మాత్రమే కాకుండా, గ్రామాలకు వెళ్ళి సువార్త పరిచర్యను చేసి, బీద దీన ప్రజలకు సహాయము చేస్తున్నారు. ఇందులో చేరి ప్రార్థించే ఒక సహోదరి, తన ఇంటి దగ్గరలో కాళులో రక్తనాళాలు ప్రభావితమయ్యింది రక్త ప్రసరణ ఆటంకపరచబడి కాళు ఉబ్బిపోయింది, పడుకున్న శయ్యమీద మిక్కిలి చింతకు కారణముగా ఉన్నారు అని అవ్వను చూసి, వీరు ఎలాగైన స్వస్థతను పొందుకొనవలెనని శ్రద్ధవహించారు. వైద్యులు ఈ అవ్వగారు మూడు నెలలు మాత్రమే ప్రాణాలతో ఉంటారు అని చెప్పేశారు. ఈ వార్తను విన్న ఆ సహోదరి స్వస్థతను ఇచ్చే యేసయ్యను గురించి చెప్పుటకు అవ్వగారి ఇంటికి వెళ్ళారు. ఆ అవ్వగారు ఆ సహోదరిని ఇంటికి రానివ్వలేదు. "నీవు నా ఇంటికి రాకూడదు" అని చెప్పి పంపివేశారు. అయినను ఆ సహోదరి తిరిగి వెళ్లకుండా నేను మీ ఇంటికి రాలేదు కాని మీ ఇంటికి బయట నిలబడి యేసయ్యను గురించి చెప్పుకొనుచున్నాను అని, యేసు చేసిన అద్భుతములను గురించి చెప్పి వారికొరకు ప్రార్థన చేశారు. ఇదే విధంగా కొద్ది రోజులు ఇంటికి బయట నిలబడి ప్రార్థన చేశారు. ఏమి ఆశ్చర్యం కొంచెం కొంచెముగా అవ్వగారి కాలిలో మార్పు తెలిసింది. దానిని చూసిన ఆ అవ్వగారిని ఇంటికి పిలిచి ప్రార్థించుటకు ప్రారంభించారు.



ఈ సహోదరు తమ యొక్క బృందముతో వేకువజామున 5 గంటలకు నిర్వహించే కుటుంబములకొరకైన Conference call prayer గురించి చెప్పగా, ఈ అవ్వగారు కూడ అందులో కలిసారు. ఆ Conference call prayerలో దేవుని యొక్క వాక్యమును గురించి కొద్ది సేపు చెప్పి ప్రార్థించారు. ఆ వాక్యములను వినే కొలది ఆ అవ్వగారి హృదయములో విశ్వాసము కలిగింది. ఆ వాక్యములను చెప్పి అవ్వగారు ప్రార్థించెకొలది కాళులో ఉండే వాపు తగ్గుట ప్రారంభించింది. పుండ్లు ఆరినది. అవ్వగారు పడుకనుంచి లేచారు. దీనిని చూసిన అతని కుటుంబికులు ఆశ్చర్యపడి ఆమెని వైద్యులవద్దకు తీసుకొని వెళ్లగా వైద్యులకు నమ్మశక్యం కాలేదు. ఇది ఎలా జరిగింది అని ఆశ్చర్యపడ్డారు. ఎందుకనగా అవ్వగారికి చేసిన అన్ని Test resultsలో normal అని వచ్చియున్నది. నరాలలో ఈ ప్రసరణ చక్కగా ఉండినది. యేసయ్యను గురించి ఎరుగని ఆ అవ్వగారు ఆమె కుటుంబికులు ఇప్పుడు యేసయ్యకు విశ్వాసులవ్వడము మాత్రమే కాదు ఆమె కిరాణా షాపుకి వచ్చే ప్రతియొక్కరికి యేసయ్యను గురించి సువార్తను ప్రకటించుచున్నారు.

ఇటువంటి ఒక అద్భుతం మాత్రమే కాదు స్నేహితుల్లారా, ఇటువంటి అనేక అద్భుతములు ఆ ప్రార్థన బృందం నిర్వహించే Conference Call Prayer ద్వారా నడుచుచున్నట్లు మనకు సందేశము వచ్చియున్నది. ఎలా దూరమునుంచి యేసు చెప్పిన వాక్యము ఆ శతాదిపతి యొక్క సేవకునికి స్వస్థపరచినదో, అదే విధంగా ఈ అవ్వగారు దూరమునుంచి వినిన దేవుని యొక్క వాక్యము ఆమెని స్వస్థపరచినది. నేడు మనము అదే Conference Call prayerలో కలిసి ప్రార్థించుచున్నాము. ఆ ప్రార్థనలలో మనము నిజాయితీగా ఉన్నామో? లేదా ఆ ప్రార్థనలో చేరి ఒక వైపు mobileలో ప్రార్థన జరుగుచుండగా, ఇంకో వైపు పనులను చేస్తున్నామా? లేదా mobileలో prayer జరిగేటప్పుడే ఇంకొక App-కు వెళ్ళి దానిని చూస్తున్నామా? Conference Call Prayer ఎంత శక్తివంతమైనది అని చూడండి ! మరణ శయ్యలో ఉండిన అవ్వగారిని లేపుటకు సాధ్యమయినట్లయితే, మన యొక్క ఎటువంటి పరిస్థితినైన మార్చగలిగినటువంటి శక్తి కలిసి ప్రార్థించే ప్రార్థనకు కలదు. అందుకు మనము అందుకు మనము క్రయధనమునిచ్చి అప్పగించుకొనెదము, ధృఢసంకల్పముతో అద్భుతములు జరుగుటకు దేవుని వద్ద ప్రార్థించవలెను.

ఇంకొక సంచలన వార్తతో వచ్చె నెల మిమ్మల్ని కలుసుకుంటాను

(వార్తలు కొనసాగును).

# ప్రార్థించే హస్తముతో

సెప్టెంబరు 2025

## రైతుల ఆత్మహత్యలు

2025వ సంవత్సరం ప్రారంభమునుంచి 3 నెలలో మహారాష్ట్రలో 767 వ్యవసాయులు ఆత్మహత్య చేసుకొన్నారు. మహారాష్ట్రలో ప్రతిరోజు 8 రైతులు ఆత్మహత్య చేసుకొంటున్నారు. ఇండియాలో సంవత్సరాన్నికి 374 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుచున్నది. 25% బియ్యం పశ్చిమబెంగాళ్ రాష్ట్రములోనే చెయ్యబడుచున్నది. వర్షాపాతం, ఋతువుల మార్పులు, నేలలో దిగుబడి తత్వం, పురుగులు వంటివి ఉత్పత్తిని ప్రభావితము చేయుచున్నది. తక్కువ దిగుబడి, ఋణం మరియు తగినంత సాగునీటి వసతులు లేనందువలన సంక్షోభం, ఏర్పడియున్నది. 2024వ సంవత్సరములో, మహారాష్ట్రలో 2,635 వ్యవసాయులు ఆత్మహత్య చేసుకున్నారు.

## ప్రార్థన విన్నపములు

1. రైతుల భద్రతకొరకు, ఆత్మహత్యల తలంపులు మారుట కొరకు ప్రార్థించుదాం.
2. ఇండియాలో దిగుబడి కాబడే బియ్యం, సరైన ధరకు అమ్మబడుటకును, రైతులకు నష్టం లేని ధరకు విక్రయించబడుటకును ప్రార్థించుదాం.
3. వర్షం మరియు పురుగులచేత వ్యవసాయం ప్రభావితం కాకుండునట్లు, దిగుబడి ఎక్కువగుటకు ప్రార్థించుదాం.
4. రైతులకు నీటుపారుదల వసతులు మరియు ఎరువులు తగిన ధరకు అందించుటకు ప్రభుత్వము చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.
5. వ్యవసాయమునకు నిరవధికంగా విద్యుత్తు లభించునట్లు ప్రార్థించుదాం.



## విద్యుత్తు రంగం

విద్యుత్తు రంగంలో 27 లక్షలమంది ఉద్యోగులు పనిచేయుచున్నారు. 33.3 కోట్లమంది కూలీలుగా ఉన్నారు. ఉద్యోగాన్నికి 1800 డ్రీ వాట్ విద్యుత్తు వినియోగించబడుచున్నది. ప్రతిసంవత్సరం 6% విద్యుత్తు అవసరత ఎక్కువగుచున్నది. కర్మాగారాలు, ఇంటి వినియోగాన్నికి మరియు వ్యవసాయమునకు విద్యుత్తు ఎక్కువగా వినియోగించబడుచున్నది. ఇండియాలో విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా నిప్పు విద్యుత్తు కేంద్రాల ఉత్పత్తి చేయబడుచున్నది. విద్యుత్తు కేంద్రాలు, అణువిద్యుత్తు కేంద్రాలు మరియు అగ్గి శక్తి విద్యుత్తు నిలయాలలో విద్యుత్తు ఉత్పత్తి చేయబడుచున్నది. విద్యుదుత్పత్తి భాగం 2029-30వ సంవత్సరంలో 64% ఎక్కువగును అని ఎదురుచూడబడుచున్నది.

## ప్రార్థన విన్నపములు

1. విద్యుత్తు రంగంలో ఉద్యోగం చేసే 27 లక్షల ఉద్యోగస్థుల రక్షణకొరకు ప్రార్థించుదాం.
2. విద్యుత్తును వృథాచేయకుండా వినియోగించుటకొరకైన అవగాహన ప్రజలకు కలుగునట్లు ప్రార్థించుదాం.
3. ఇండియాలో అన్ని గృహాలలో విద్యుత్తు వసతి ఏర్పరచబడుటకు ప్రార్థించుదాం.
4. విద్యుత్తు ఎక్కువగా ఉత్పత్తి చేయబడుటకును, విద్యుత్తు కేంద్రాలలో ఖాళీ భర్తీ చేయబడుటకును ప్రార్థించుదాం.
5. విద్యుత్తు నిరంతరాయంగా లభించుటకును, విద్యుత్తు కేంద్రాలు చక్కగా నిర్వర్తించుటకును ప్రార్థించుదాం.





## లైంగిక వేదింపుల వాదాలు

ఇండియాలో సగటున ప్రతిరోజు 86 లైంగిక వేదింపుల కేసులు నమోదు చేయబడుచున్నవి. ఇందులో 82 కేసులలో లైంగిక వేదింపుల చేసినవారు ప్రభావితం కాబటిన అమ్మాయి ఎరిగిన వ్యక్తిగానే ఉన్నారు. ఇండియాలో ప్రతి గంట సేపటికి 4 లైంగిక వేదింపుల కేసులు నమోదుచేయబడుచున్నవి. ఇంకా ఇండియాలో 18 మొదలుకొని 30 వయస్సుకు సంబందించిన మహిళలే ఎక్కువగా స్థాయిలో లైంగిక వేదింపుల చేత ప్రభావితమవుచున్నారు. 2017వ సంవత్సరము మొదలుకొని 2022వ సంవత్సరము వరకు, 1.89 లక్షల కేసులలో, 1.13 లక్షల మహిళలు 18 మొదలుకొని 30 వయస్సుకు సంబందించినవారు అనేది గుర్తించదగ్గ విషయం. ప్రతి 4 మందిలో ఒక మహిళ 16 సంవత్సరాలనుంచే లైంగిక వేదింపులకు గురవుచున్నది. ప్రతి 6గురిలో ఒక బిడ్డ లైంగిక వేదింపులకు గురికాబడియున్నది. ప్రతి 18మందిలో 1 మగవాడు 16 వయస్సునుంచే లైంగిక వేదింపులకు గురవుచున్నారు. 2024వ సంవత్సరములో 71,227 లైంగిక వేదింపులు భద్రతాసిబ్బంది ద్వారా నమోదు చేయబడియున్నవి.

## ప్రార్థన విన్నపములు

1. లైంగిక వేదింపుల కేసులు ముగించుటకు న్యాయశాఖ చర్యలు తీసుకొనుటకు ప్రార్థించండి.
2. ప్రతి గంట సేపటికి 4 కేసులు నమోదు చేయబడే ఇండియా దేశములో ఈ దౌర్భాగ్య స్థితి మారుటకు ప్రార్థించుదాం.
3. లైంగిక వేదింపుకు గురయిన వ్యక్తులు ఇందులోనుంచి బయటికి వచ్చుటకును, ఇందుకు కారణముగా ఉండే వారికి న్యాయశాఖ తగిన శిక్ష విధించుటకు ప్రార్థించుదాం.
4. ఎక్కువగా ప్రభావితమయ్యే మహిళలకు పునర్జీవన కేంద్రాలు సహాయములు చేయుటకు ప్రార్థించుదాం.
5. చిన్నవయస్సునుంచే లైంగిక వేదింపులకు గురయ్యే బాలికల మధ్యలో ఒక అవగాహన కలుగుటకు ప్రార్థించుదాం.



## రైల్వే శాఖ

ఇండియాలో 13,169 ప్రయాణికులు రైలులోను, 8739 సరుకుల రైళ్ళు పనిచేయుచున్నది. సుమారు 12 లక్షల సేవకులు పనిచేయుచున్నారు. గడచిన 5 సంవత్సరములలో 219 రైలు దుర్ఘటనలు జరిగియున్నవి. 2018-19వ సంవత్సరములో 59 రైళ్ళు, 2019-20వ సంవత్సరములో 55 రైళ్ళు, 2020-21వ సంవత్సరం 22 రైళ్ళు, 2021-22వ సంవత్సరములో 35 రైళ్ళు 2022-23వ సంవత్సరములో 48 రైళ్ళు అని మొత్తం 219 రైళ్ళ విపత్తులో చిక్కుకొన్నట్లుగా తెలియజేయబడియున్నది. 2023-24వ మాత్రం 313 ప్రయాణికులు బలి, 1000కన్నా ఎక్కువగమంది భారిగా గాయపరచబడియున్నారు. గడచిన 10వ సంవత్సరములో 638 విపత్తులు, 748 మంది బలి, 1500కన్నా ఎక్కువమంది భారీగాయం. దేశము మొత్తం రాష్ట్రములు కలిపే విధంగా 1.06 లక్షల కిలో మీటర్ దూరమునకు రైల్వే పట్టాలు ఉన్నవి. గడచిన 10 సంవత్సరములలో, 638 రైళ్లు విపత్తులు జరిగియున్నవి. 748 మంది బలియయియున్నారు. 1500కన్నా మంది భారిగాగాయపరచబడియున్నారు.

## ప్రార్థన విన్నపములు

1. రైళ్వేశాఖలో ఉద్యోగం చేసే 12 లక్షల మంది ఉద్యోగుల యొక్క భద్రత కొరకు ప్రార్థించుదాం.
2. రైళ్లు విపత్తులు ఆటంకపరచబడుటకును, పట్టాలు సరిచేయబడుటకును ప్రభుత్వ చర్య తీసుకొనునట్లు ప్రార్థించుదాం.
3. దీర్ఘంగా ఎక్కువ దూరం బండిని నడిపేవారికి పని సమయాన్ని తగ్గించి, అందుకు తగిన వ్యాక్తులు నియమించబడుటకు ఖాళీ స్థలాలు భర్తీచేయబడునట్లు ప్రార్థించుదాం.
4. అన్ని సిగ్నల్స్ సరిచేయబడుటకును, తగిన భద్రతా వళయములు నిర్మించబడుటకును ప్రార్థించుదాం.
5. దీనికన్నా ఎటువంటి మరణకరమైన దుర్ఘటనలు జరుగకుండునట్లు సరైన పద్ధతిలో రైళ్వే శాఖ పనిచేయుటకు తగిన జ్ఞానం ప్రతియొక్కరికి కలుగునట్లు ప్రార్థించుదాం.





# యాజక గుడారం

యాజక గుడారములో పరిచర్య చేయుట కొరకే దేవుడు యాజకులను ఎన్నుకొనెను. ఈ నెల యాజకుల యొక్క పరిచర్యలను గురించి చూడబోవుచున్నాము.


ప్రభువు ఇశ్రాయేలీయులను చూసి మీరే నాకు స్వజనమైయున్నారు! మీరు నాకు మీరూ నాకు యాజక రాజ్యము పరిశుద్ధ జాతీగా ఉండెదరు అన్నారు (నిర్గమ. 19:5,6).

ప్రభువు లేవీయులను ఇశ్రాయేలు జనులనుంచి విభజించెను. విభజించబడిన లేవీయుల నుంచి ఆయన అహరోనును అతని కుమారుని వంశమును యాజకులుగా ఎన్నుకొని వారిని యాజకులుగా అభిషేకించిన తరువాతనే పరిశుద్ధ స్థలమునకు సేవ చేయుటకు నియమించబడ్డారు.

## ప్రాకారములో బలులను అర్పించుట

దేవుని యొక్క సన్నిధిలో ప్రజలు చేసిన పాపముల కొరకు యాజకుడు బలులనర్పించి పాపపరిహారము చెయ్యవలెను. యాజకుడు రోజంతా బలిపీఠముమీద కర్రలను వేసి బలులను దహించవలెను. ఏఫోదు టంగీని ధరించి బలిపీఠము అగ్నిని మండిన బూడిదను బలిపీఠమునకు పక్కన పడవేసి మరలా వేరొక వస్త్రమును ధరించవలెను. వస్త్రమును ధరించి బూడిదను పాళెమునకు వెలుపల దూరంగా శుభ్రమైన ఒక స్థలములో పోయవలెను. బలిపీఠముమీద నిప్పు ఆరిపోకుండా ఎల్లప్పుడు మండుచుండవలెను.

బలి యొక్క రక్తమును బలిపీఠము యొక్క కొమ్ముల మీద పూసి ఇతర రక్తమును బలిఫీఠము క్రింద కుమ్మరించవలెను. పరిశుద్ధ స్థలములో దీపస్థంబము ఎల్లప్పుడు సాయంకాలము మొదలుకొని ఉదయము వరకు మాత్రము ప్రభువు యొక్క సన్నిధిలో మండునట్లు వెలిగించవలెను.



పరిశుద్ధమైన మేజ బల్ల మీద రొట్టెలను ప్రతి విశ్రాంతి దినము పేర్చి పెట్టి దూపవర్గం వెయ్యవలెను. మహా పరిశుద్ధ స్థలమునకు ప్రధాన యాజకుడు మాత్రము సంవత్సరమునకు ఒకసారి ప్రవేశించి, రక్తములో కొంచెం తీసుకొని కృపాసనము మీద ప్రోక్షించి మరలా కొంచెం కృపాసనము ముందు ఏడు మార్లు ప్రోక్షించి ఇశ్రాయేలు ప్రజల యొక్క సమస్త పాపములను పాపనివారణ చెయ్యవలెను.

## యాజకుడు చెయ్యవలసినవి

- ప్రజలవద్ద: ఇశ్రాయేలీయులందరు వినునట్లు ధర్మశాస్త్రమును పటించవలెను. కుష్టరోగమును గురించి బోధించవలెను.

- శుద్ధీకరించే యాజకుడు, కుష్టరోగమును తెలుసుకొని కుష్టములేనివాడిని శుద్ధుడు అని నిర్ధారించవలెను.

- ప్రజలకు తీర్పుతీర్చి న్యాయం ఏమిటని ప్రకటించెదరు.

- యాజకుడు బూరలను ఊదతగినవాడు.

- యుద్ధము చేయు తోచునప్పుడు యాజకుడు ప్రణాళికను చెప్పుటకు ప్రజలవద్ద మాట్లాడవలెను.

దేవునికి యాజకపని చేయునిమిత్తము అహరోను అతని కుమారులు నియమించబడ్డారు. యాజకుల యొక్క మూడు ప్రధాన పరిచర్యలను ద్వితీయోపదేశఖాండము 10:8లో చదువుచున్నాము.

## దేవునియొక్క నిబంధనమందసము మోయుటకు...

అవును, ఇశ్రాయేలు దండు బయలుదేరునప్పుడు నిబంధన మందసమును ప్రతిష్ఠ చేయబడిన యాజకులు మోయవలెను. మనము కూడ నిబంధనమందసమైన దేవుని యొక్క వాక్యమును, శక్తి మరియు మహిమను మోయవలెను.


## దేవుని యొక్క సన్నిధిలో నిలబడి ఆయనకు ఆరాధన చేయుటకు...

దేవుడు ఇశ్రాయేలీయులను ఆహ్వానించేటప్పుడే నాకు ఆరాధన చేయునట్లు నా ప్రజలను పోనివ్వు అనెను. మనల్ని గురించి, ఈ ప్రజలౌ నా కొరకు ఏర్పరచాను వీరు నన్ను స్తుతించి వచ్చెదరు అనెను. అందవలన స్థిరమైన రాజ్యమును పొందుకొనెదరు అని మన భయముతోను భక్తితోను దేవునికి ఇష్టముగా ఆరాధన చేయునట్లు కృపను గురించి చెప్పెదము...

## ఆయన నామము ద్వారా ఆశీర్వదించుటకు...

ఇశ్రాయేలును ఆశీర్వదించుటే దేవునికి చిత్తము ఇష్టమైయున్నది. మనల్ని చూసి లేఖనము చెప్పుచున్నది. మీరు ఆశీర్వాదమును స్వతంత్రించుకొనునట్లు, ఆహ్వానించబడియున్నవారు అని తెలుసుకొని ఆశీర్వదించండి. అంత్యకాల యాజకులైనటువంటి మనము పాపము చేసే మనుష్యుల కొరకు బలియైన యేసు క్రీస్తు ద్వారా బ్రతిమలాడుకొనుటకు సమస్త మనుష్యులు పరిశుద్ధపర-చబడుటకును పరలోక భాగ్యమును పొందే ప్రభువు యొక్క వాక్యములను సువార్తగా ప్రకటించవలెను.





# ఉజ్జీవపు విత్తనములు!

అంత్యకాల ఉజ్జీవపు రోజులలో జీవించుచున్న తమ్ముడు, చెల్లెలు! ప్రతినెల ఉజ్జీవపు విత్తనములు అనే శీర్షిక ద్వారా మిషనరీల యొక్క శ్రమల మధ్యలో, ఎలా ఉజ్జీవము కొరకు విత్తబడ్డారు అనే దానిని గురించి చూచుచున్నాము. ఈ రోజు ఇశ్రాయేలు రాజ్యము నిర్మించబడుటకు సమస్తము తెరచి అలసిపోకుండా పరిచర్యను మిషనరీ జాన్ థామస్ టక్కర్ గారిని గురించే చూడబోవుచున్నాము.

1807వ సంవత్సరం నవంబరు నెల 10వ తేదీ ఐర్లాండులో జన్మించిన ఇతను, చిన్నతనం నుంచే భక్తిలోను, క్రమశిక్షణలోను పెంచబడ్డారు. 19వ వయస్సులో ఒక మంచి న్యాయవాది కావలెను అనుకొని, ప్రభుత్వ కళాశాలలో చదివి న్యాయవాదిగా ఉద్యోగముచేశారు.

1827వ సంవత్సరం ఐర్లాండులో చర్చి మిషన్ సొసైటీ ద్వారా నిర్వహించబడిన మిషనరీ కూడికలో యేసయ్య సువార్త పరిచర్యను సంపూర్ణ సేవకునిగా చేయుటకు దేవుని ఆహ్వానించబడుటను గ్రహించి, తాను ఇష్టముగా చేస్తూ వచ్చిన న్యాయవాద వృత్తిని వదిలి 1833వ సంవత్సరం లండనులో గల ఒక వేద పాఠశాలలో చేరి చదివి ముగించి, 1836వ సంవత్సరం జూన్ నెల 5వ తేది ఇంగ్లండులో గురువుగా బాధ్యతలుస్వీకరించారు.

1836వ సంవత్సరం CMS మిషన్ ద్వారా జాన్ థామస్ గారు చెన్నైకు పంపబడి, ఆరు నెలల్లోనే తమిళ భాషను నేర్చుకొని, 1837వ సంవత్సరం ఫిబ్రవరి 5వ నెల తిరునల్వేలి జిల్లా పైజ్ఞానపురం అనే గ్రామమునకు సువార్తను ప్రకటించుటకు వచ్చెను. 1838వ సంవత్సరం అక్టోబరు నెల 4వ తేది మేరి మేరీ డేవిస్ ను వివాహమాడారు. తరువాత దంపతులుగా కలిసి అక్కడున్న పలు గ్రామములకు నడిచి వెళ్ళి సువార్తను ప్రకటించారు. వారికి 3 పిల్లలు జన్మించారు. జాన్ థామస్ గారు సువార్తను ప్రకటించిన ప్రాంతములో బేరసారలు ఉండెను. అక్కడున్న ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితి మిక్కిలి దయనీయంగా ఉండెను. కాబట్టి భూమిని వినియోగించి, భూమి రకాన్నికి తగినట్లుగా చెట్లను నాటి, గ్రామాలను శుభ్రపరచి, పలురకాలైన చెట్లను నాటి, పలు రకాలైన చెట్లను నాటి, ఎండిపోయిన గ్రామాలను సువాసన గల పూలతోటగా మార్చారు. ఇతని సేవను చూసి, మొదటగా తాటి చెట్లను ఎక్కే ప్రజలు సువార్తను విని, యేసయ్యను అంగీకరించినందువలన వారికొరకు ఒక చిన్న ఆలయమును నిర్మించారు.

1844లో పాఠశాల ఒకటి ప్రారంభించారు. అనాథ మరియు వెలివేయబడిన పిల్లలకొరకు ఆశ్రమాలను నిర్మించారు. ఇందువలన యేసయ్యను ఎరుగని అనేకులు యేసయ్యను అంగీకరించి వారి పిల్లలను పాఠశాలకు పంపారు. అక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులు విద్యలోను క్రమశిక్షణలోను వర్ధిల్లారు. పైజ్ఞానపురం చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు అనేకులు యేసయ్యను అంగీకరించారు. వారికి బాప్తిస్మమిచ్చి, ఉదయం, సాయంత్రం సమయాలలో ఆరాధన నిర్వహించుటకు ప్రసంగీకుని కూడ నియమించారు.


జాన్ థామస్ గారి సువార్త పరిచర్యను సామాజిక అభివృద్ధి పనులను చూస్తున్న వ్యతిరేకులు, ఆకులద్వారా నిర్మించబడియున్న ఆలయములను నిప్పుతో కాల్చివేశారు. క్రైస్తవుల ఇండ్లను, ఆస్తులను, వారి యొక్క దిగుబడి అందించే పొలాలను నాశనముచేసి వారిని సమాజమునుంచి వెలివేశారు. క్రైస్తవులు వీటిని ఓపికతో సహించారు. శ్రమకాలములో దేవుడిని ఇంకా ధృడముగా పట్టుకొని విశ్వాసములో బలపరచబడ్డారు. ప్రతియొక్కరు క్రీస్తుని విడిచి వెనుక వెళ్లలేదు ఇది వ్యతిరేకులకు బాగా

ఆవేశాన్ని కలుగజేసింది. 1845వ సంవత్సరం పైజ్ఞానపురంలో వాటి చుట్టు ప్రక్కల ప్రాంతములలోను పెద్ద తుఫాను గాలి తాకిడిచేసినప్పుడు, కలరా, వాంతులు బేదులు వంటి రోగాలు పలు గ్రామాలలో వ్యాప్తిచెందనారంభించింది. వీటికి మధ్యలో తీవ్రమైన కరువు, త్రాగునీటికి ఆటంకం కలిగింది. ఎక్కడ చూసిన మరణ విలాపములు వినిపించింది. ఇందులో జాన్ థామస్ గారి కుమార్తె మేరి జెను కూడా మరణించింది. కరువు, ఆకలి, మరణకరమైన రోగములు ఈ ప్రజలు యేసు అంగీకరించినదే కారణం అని నిందమోపారు. కాబట్టి ఇతడు ఇక్కడ ఇంకా సువార్తను ప్రకటించకూడదు అని ఆయనకు వ్యతిరేకముగా హింసాత్మక చర్యలో పాలుపంచుకున్నారు, భయపెట్టారు, అయినను ఆయన కొంచెం కూడా భయపడలేదు, తన ప్రజలు మరణించిపోయిన పరిస్థితిలో కూడా మనస్సు తొట్రుపడకుండా, నష్టపోయిన ప్రజలయొక్క పునర్జీవనముకొరకు గ్రామలకు వెళ్లి కఠోరంగా శ్రమించి, ప్రజలకు సేవచేశారు. వారి భార్యా స్త్రీల జీవనాధారము కొరకు స్వయం సహాయక బృందాలు రూపొందించి ఆర్థికతను అభివృద్ధిచెందించారు. స్త్రీలకు విద్యావసరతలు అందించుట కొరకు ఒక పాఠశాలను ఏర్పరచారు.

సువార్త పరిచర్యను, సామాజిక సేవలను, మహిళా అభివృద్ధి చర్యలను చూసిన ఆ గ్రామ ప్రజలు అనేకులు, యేసు క్రీస్తుని స్వంత రక్షకునిగా అంగీకరించారు. కాబట్టి దేవుడిని ఆరాధించుటకొరకు ఒక ఆలయం నిర్మించుటకు ప్రయత్నించి, 1844వ సంవత్సరం జూన్ నెల 20వ తేది ప్రారంభించి, 1847వ సంవత్సరం డిసెంబరు నెల 9వ తేదీన ఆలయమును నిర్మాణము ముగించి, పరిశుద్ధ పౌలు ఆలయం అని పేరుపెట్టి ప్రతిష్ట చెయ్యబడి, పైజ్ఞానపురం 1857వ సంవత్సరం వరకు 5,500గ ఉండిన క్రైస్తవుల సంఖ్య 1869వ సంవత్సరాఅన్నికంతా 45,000గా హెచ్చించబడింది.


అంతేగాక వెళ్ళాలన్విలయ్, ఆరుముగనేరి, నాలుమావడి, కట్బాపురం, కయామొయి, ప్రకాసపురం, పన్నవిళై, క్రిస్టియాన్ నగరం గ్రామాలలో పెద్ద ఆలయములను నిర్మించారు. సుబ్రమణ్యాపురం, రాజమణిపురం, పువర్నూర్ గ్రామాలలో జీవించిన దిగువజాతి ప్రజలు యేసయ్యను అంగీకరించారు అక్కడ కూడా ఆలయములు నిర్మించబడినవి. అది మాత్రమే కాకుండా 125 గ్రామాలలో సువార్తను ప్రకటించి, ఆలయములను నిర్మించారు. 54 విద్యాసంస్థలు నిర్మించారు. ఆలయములలో ఉపదేశకులను ఏర్పరచి, సువార్త పరిచర్యకొరకు 54 సువార్తికులను ఏర్పరచారు. ప్రజలను బలపరచుటకొరకు 12 గురువులను నియమించారు. ఇతని యొక్క అలసిపోని శ్రమవలన సంఘాలు బాగ అభివృద్ధి చెందాయి.

33 సంవత్సరాలు నిరంతరాయంగా శ్రమించి, పైజ్ఞానపురాన్నికి దానిని చుట్టు ప్రక్కల గ్రామములకు తన జీవితాన్ని అప్పగించుకొనిన జాన్ థామస్ అయ్యర్ 1865వ సంవత్సరం చాలా బలహీనపరచబడ్డారు. ఇంగ్లాండుకు వెళ్ళి వైద్య చికిత్సను పొందుకొని, కొంచెం కోలుకున్న వెంటనే పైజ్ఞానపురాన్నికి ప్రజల యొక్క ప్రేమను, అభిమానాన్ని తట్టుకోలేకుండా, తాను మరణించినను తిరునల్వేలి ప్రజల మధ్యలో మరణిస్తాను అని పట్టుదలతో మరలా పైజ్ఞానపురాన్నికే మరలా వచ్చారు. జాన్ థామస్ గారి యొక్క శరీరము క్రమంగా బలహీనపరచబడి, తన యొక్క 62వ వయస్సులో



1870వ సంవత్సరం మార్చి నెల 28వ తేది నిత్య విశ్రాంతిలోనికి ప్రవేశించారు.

**ప్రపంచ ఆధిపత్యం, విలాసవంతమైన జీవితమును ద్వేషించి, మన ఇండియా దేశమును ద్వేషించి, దేవుని యొక్క ప్రేమను చూపించి, ఆయన వాక్యమును విత్తి, దేశమును ప్రార్థనతో కప్పి, పలు వ్యతిరేకతలమధ్యలో సంఘములను నిర్మించి ఏర్పరచి, ప్రజలు నిరభ్యంతరంగా ప్రభువును కనుగొనునట్లు చేశారు. నేడు మీరు ఇన్ని శ్రమలను ఎదుర్కొని పరుగెత్తుటకు సిద్ధమా?**




ఉపాధ్యాయుల దినోత్సవం
డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్
జన్మదినమునననుసరించి,
సెప్టెంబరు 5వ తేదీ
జరుపుకొనుచున్నాము.
ఉపాధ్యాయులు విద్యార్థుల
యొక్క జీవితములో
ముఖ్యమైన పాత్ర
పోషించుచున్నారు. వారి
జ్ఞానమునందించుట మాత్రమే
కాదు, విద్యార్థుల యొక్క
ఆధ్యాత్మికత మరియు
విలువలను రూపొందించే
ముఖ్యమైన పాత్ర
వహించుచున్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులతో సత్సంబంధాలు కలిగియుండుటకు:

- ప్రతి యొక్క విద్యార్థిని శ్రద్ధగా గమనించి, వారి యొక్క అవసరతలను పూర్తి చెయ్యండి.
- విద్యార్థులు చేసే మంచి పనులను ప్రశంసించి వారిని ప్రోత్సహించెదరు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు ఓపికతో సమాదానమివ్వటమేకాకుండా, సందేహాలను తీర్చుటకు ప్రయత్నించండి.
- తరగతిలో మాత్రమే కాకుండ, తరగతి గది బయట కూడా విద్యార్థులతో మాట్లాడేటప్పుడు, వారి యొక్క నమ్మకమును పొందుకొనుట సహకరించును.
- విద్యార్థులు శ్రద్ధతో నేర్చుకునే విధంగా, తరగతి ఆహ్లాదకరంగా మార్చుట ఆవశ్యకము.

## విద్యార్థులు ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కలిగియుండుటకు:

- ఉపాధ్యాయుల యొక్క జ్ఞానమును, మార్గదర్శకములను గౌరవించి నడుచుకొనవలెను.
- సందేహాలను అడిగి నివృద్ధిచేసుకొనవలెను.
- తరగతిలోను, పాఠశాల ఆవరణములోను మంచి పద్ధతిలో నడుచుకొనవలెను.
- ఉపాధ్యాయుల వద్ద ఎల్లప్పుడు సఖ్యతలను ఏర్పరచుకొనండి.
- చదువులోను, తరగతి గదిలోను బాధ్యతతో నడుచుకొనండి.

ఈ విషయములన్నింటిని అవలంబించి ఉపాధ్యాయులు విద్యార్థులు
ఒకరికి ఒకరు అర్థం చేసుకొని ఒకరికిఒకరు ఆదరణగా ఉండినట్లయితే,
మంచి విద్యావాతారవరణము కలుగుటకు సాధ్యము.